# నేడే పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలు

- భారీ పోలీస్‌భద్రతతో ఏర్పాట్లు

**నంద్యాల క్రైం, జనవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ పోలీస్‌రిక్రూట్‌మెంట్ బోర్డు అధ్వర్యంలో ఈనెల 22వ తేది ఆదివారం పోలీస్‌కానిస్టేబుల్ (సివిల్స్ ఏపీఎస్పీ) అభ్యర్థులకు ప్రిమిలీనరీ రాతపరీక్ష నిర్వాహణకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. శనివారం సిబ్బందికి బ్రీఫింగ్ చేశారు. 33 పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా సిసి కెమెరాల పనితీరుపై నిఘా పెట్టారు. నంద్యాల పట్టణంలో 28 పరీక్ష కేంద్రాలు, పాణ్యం ఆర్‌జిఎం కళాశాలలో 5 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందే చేరుకోవాలని సూచించారు. పరీక్ష రాసేందుకు వచ్చే అభ్యర్థులకు అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద డిఎస్పీస్తాయి అధికారి ఫ్లైయింగ్ స్క్వాడ్‌లో పర్యవేక్షిస్తామన్నారు. పరీక్ష ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు ఉంటుంది. అభ్యర్థులు హాల్‌టిక్కెట్‌లతో పాటు గుర్తింపుకార్డుతో పాటు బ్లూ లేదా బ్లాక్ పెన్నులతో హాజరుకావాలి. పరీక్షకు వచ్చే యువతీ యువకులు సెల్‌ఫోన్‌లు ఇతర వస్తువులు పరీక్షహాల్‌లోకి అనుమతించబోరు. పరీక్ష కేం ద్రాల వద్ద 144 సెక్షన్, పోలీస్‌యాక్టు అమలులో ఉంటుంది. పరీక్ష కేంద్రాలకు దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లు, బుక్‌స్టోర్‌లో మూసివేయాల్సి ఉంటుంది. 327 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ రమణ, డిఎస్పీలు మహేశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రామాంజినాయక్, మారుతిరావు, సిఐలు దస్తగిరిబాబు, ఓబులేసు, సుధాకర్‌రెడ్డి మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



పరీక్ష కేంద్రాలను పరిశీలించిన, సూచనలు ఇస్తున్న డిఎస్పీ, జిల్లా ఎస్పీ,


# కర్నూలు । నంద్యాల వార్త

22 జనవరి, 2023 | ఆదివారం | పేజీలు 4




# మల్లన్న నీ చెంత ఇదేమి చోద్యం సామి

అక్రమార్జనే ధ్యేయమా ధర్మకర్త తీరు...?



• వివరాలు 2లో

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 21, ప్రభాతవార్త :** శివ...శివా... శ్రీశైల మల్లన్న నీ చెంత ఇదేమి చోద్యం స్వామి.సేవా చేస్తామని నీ వద్ద ప్రతిజ్ఞ చేసి దళారుల దందాలకు తెరలేపడం ఎంత వరకు సబబు స్వామి .శ్రీశైలంలో అవినీతి,అక్రమాలకు తావులేకుండా అడ్డుకట్ట వేసేందుకే ప్రభుత్వ మా దర్మకర్తల మండలి నియమించిందని ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి ప్రకటిస్తుంటే అందుకు విరుద్దంగా మల్లన్న ఆదాయం కు గండికొట్టే విధంగా అక్రమార్జనే ధ్యేయంగా దర్మకర్తల తీరు దాపురించడం శ్రీగిరి క్షేత్రంలో చర్చానీయా ంశంగా మారింది.ధర్మకర్తల్లో ఎవ్వరి తీరు వారిది అన్నట్లుగా దేవస్థానం ఆదాయంకు తూట్లు పొడిచే విధంగా వ్యవహరించడం ఇదేక్కడి తీరు అని క్షేత్రంలో విమర్శలు వేల్లువేత్తుతున్నాయి.ఓకరు ఏమో టెండర్లు మా వూరి వారికి రావాలి,మరోకరెమో మొము చెప్పినవారికి ఉద్యోగం ఇవ్వాలి,మరోకరేమో మల్లన్నస్వామి పేరుతో ధర్శనాలు చెయించుకోని అక్రమార్జన పోందాలి,మరోకరేమో నా రెకమెండెషన్ అమలు పరచాలి అని మల్లన్న స్వామి దగ్గర లోగుట్టు వ్యవహారాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఇందుకు సాక్ష్యత్తు ఓ ఉధాహరణగా శ్రీశైలం ధర్మకర్తల మండలి సభ్యురాలు బురుగురెడ్డి పద్మజా తన దగ్గర అటెండర్‌గా వ్యవహరించే నాయక్‌తో చరవాణిలో సంబాషిస్తున్న అడియో కలకలం రెపింది.స్వామిఅమ్మవార్ల అబిషేకా దర్శనాలు చెయించుకుంటే మనకు కొంత సోమ్ము వస్తుంది కధా అనే అడియె సోషల్ మీడియోలో వైరల్‌గా మారింది.

## పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి : జిల్లా కలెక్టర్

- ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతిలో నూరు శాతం
- ఉత్తీర్ణత రావాలి – జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు




**కర్నూలు జనవరి, 21, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెటి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడవలసిన బాధ్యత విద్యాధికారుల పై ఉందని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం నగరంలోని బి క్యాంప్ నందుగల టీజీ లక్ష్మీ వెంకటేష్ కళ్యాణమండపం నందు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, ఎస్ఎస్ఎ పిఓ లతో కలిసి ఎంఈఓ లకు ప్రధానోపాధ్యాయులకు వర్క్ షాప్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెటి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడవలసిన బాధ్యత విద్యాధికారులపై ఉందని, పాఠశాలలోని ఉపాధ్యాయులను మొదలుకొని జిల్లా డిఈఓ వరకు ప్రతి ఒక్కరు కృషి చేస్తేనే మనము మన జిల్లాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించగలమన్నారు. జిల్లాలో 2022-2023 విద్యా సంవత్సరానికి 31766 విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు హాజరు కానున్నారని అందులో ప్రభుత్వ పాఠశాలల ద్వారా 22791 మంది విద్యార్థులు, ప్రైవేటు పాఠశాలల ద్వారా8975 మంది విద్యార్థులు హాజరుకానున్నారు అన్నారు ఈ విద్యా సంవత్సరంలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని పేర్కొన్నారు గ్రామీణ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులు ఫెయిల్ అయితే వారు మరలా తిరిగి చదవడం చాలా కష్టమని కనుక ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివే ప్రతి ఒక్క విద్యార్థి ఖచ్చితంగా ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. హాస్టల్ మరియు రెసిడెన్షియల్ పాఠశాల నందు గల విద్యార్థులను చైతన్య పరిస్తే మనం అనుకున్న లక్ష్యాన్ని చేరువచ్చన్నారు.

## ఆత్మకూరు,నంద్యాల రహదారిపై పులి సంచారం

**ఆత్మకూరు,జనవరి 21,ప్రభాతవార్త:** ఆత్మకూరు నంద్యాల రహదారిపై పులి సంచరించడంతో బస్సులోని ప్రయాణికులు, ద్విచక్ర వాహనాదారులు తీవ్ర భయాందోళనకు గురి అయ్యారు. శుక్రవారం రాత్రి 10.30గంటల ప్రాంతంలో ఆత్మకూరు డిపోకు చెందిన బస్సు ప్రయాణికులతో నల్లకాలువ గ్రామ సమీపంలోని వై.యస్.ఆర్.స్మృతివనం దగ్గరకు రాగానే రోడ్డుపై పులి అటు ఇటు తిరుగుతుండగా అప్రమత్తమైన బస్సు డ్రైవర్ ప్రయాణికులను అప్రమత్తం చేసి దాదాపు 15 నిమిషాలు హారన్ కొట్టగా పులి రోడ్డు పక్కకు వెళ్ళడంతో బస్సు ముందుకు సాగింది. ప్రాణాలను అరచేతిలో పెట్టుకున్న ప్రయాణికులు హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నారు. వన్య ప్రాణులు తిరిగే ప్రాంతంలో రాత్రి పూట ఫారెస్టు బీట్ అధికారులు కనిపించక పోవడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## యాగంటీశ్వరున్ని దర్శించుకున్న ఈటెల

**టీజీ వెంకటేష్ ఇంట్లో తేనీటి విందు**



**కర్నూలు, జనవరి 21, ప్రభాతవార్త :** తెలంగాణ బిజెపి శాసనసభ్యులు ఈటల రాజేందర్ కర్నూలు జిల్లా యాగంటి లో ఉన్న శివాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా యాగంటీశ్వరుడికి విశేష పూజలు జరిపించారు. ఆలయ అర్చకుల ఆశీస్సులు పొందారు. తర్వాత కర్నూల్లో మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ఇంట్లో తేనీటి విందులో పాల్గొన్నారు. స్థానిక బిజెపి నేతలు ఈటెలతో కలిసి టీజీ వెంకటేష్ ఇంటికి వెళ్లారు. ఆయనను ఆహ్వానించిన టీజీ వెంకటేష్ నాయకులకు తేనీటి విందు ఇచ్చారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఈటెల వంటి నేత పార్టీలో ఉండడం సంతోషకరమని అన్నారు. బిజెపి పార్టీ దినదినాభివృద్ధి చెందుతూ దేశవ్యాప్తంగా విస్తరిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కర్నూలు నాయకులలో పార్టీ పట్ల చాలా చిత్తశుద్ధి ఉందని ప్రశంసించారు. కర్నూల్ లో బిజెపి పార్టీ రోజురోజుకు బలపడుతుందని ఆయన అన్నారు

## వైసీపీ అసలు పార్టీనే కాదు

- జనసేన నేత నాగబాబు
- కర్నూలులో వీర మహిళల సమావేశం





**కర్నూలు జనవరి, 21, ప్రభాతవార్త :** వైసీపీ అసలు పార్టీనే కాదని.. దౌర్జన్యాలు, అరాచకాలకు చిరునామా అని.. జనసేన నేత నాగబాబు విమర్శించారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీ ఎవరితో పొత్తులు పెట్టుకుంటుంది? ఎవరు ఎక్కడ పోటీ చేస్తారనేది.. అధినేత పవన్ ప్రకటిస్తారని స్పష్టం చేశారు. పవన్‌పై పోటీ చేస్తానన్న అలీ వ్యాఖ్యలపై స్పందించడం.. దండగని అన్నారు. కర్నూలులో నిర్వహించిన వీర మహిళల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కర్నూలు మౌర్యాఇన్ ఫంక్షన్ హాల్ లో జనసేన పార్టీ వీర మహిళలు మరియు జన సైనికుల సామూహిక సమావేశంలో హాజరైన పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు కొణిదల నాగబాబు, చిలకం మధుసూదన్ రెడ్డి, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, టీసి వరుణ్, పాణ్యం నియోజకవర్గ ఇన్చార్జ్ చింత సురేష్ బాబు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ రేఖ గౌడ్, రాయలసీమ వీర మహిళ ప్రాంతీయ కమిటీ సభ్యురాలు హసీనా బేగం, జనసేన నాయకులు హర్షద్, చల్ల వరుణ్, తేన రాజు ,మల్లయ్య, వెంకప్ప ,లక్ష్మన్న, మల్లప్ప, తదితరులు పాల్గొన్నారు ఎలయన్స్ ఉంటుంది. ఎలాంటి విధానంతో ముందుకు వెళ్తున్నారన్నది పవన్ త్వరలోనే చెబుతారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 50:50 ఎన్నికల్లో పోటీ చేసే చాన్స్ ఉందని చెబుతున్నారుగా... అనే ప్రశ్నకు.. నాగబాబు.. ముందు అవ్వాలిగా, ఎలయన్స్ నుంచి సమాచారం వస్తే కథా ఎవరు ఎక్కడ నుంచి పోటీ చేస్తారన్నది తెలుస్తుంది..దాని గురించి మాట్లాడుకోవాలి.. ఏమీ సమాచారం రాకముందే మనం కానీ, నేను కానీ మాట్లాడుకోవడం కరెక్ట్ కాదు. అనా న్నరు. వైసీపీ పార్టీపై మీ అభిప్రాయం ఎంటని అడిగిన ప్రశ్నకు..నాగబాబు అది ఒక పార్టీనా అది.. చాలా అరాచకం, దుర్మార్గం, దౌర్జన్యం ఇవన్నీ కలిస్తే వైసీపీ పార్టీ.. పవన్ కళ్యాణ్ పై అలీ పోటీకి దిగుతాడా అనే మాటకు నాగబాబు.. దానిపై ఎటువంటి కామెంట్ లేవు.. నో కామెంట్స్.. అన్నారు.

## మానవ తప్పిదాలతోనే రోడ్డు ప్రమాదాలు ; ఎమ్మెల్యే




**ఆదోనిటౌన్, జనవరి21, ప్రభాతవార్త ;** మద్యం సేవించి సెల్‌ఫోన్‌లో మాట్లాడుకుంటూ అతివేగంతో వాహనాలు నడపడం, ఇలాంటి నిర్లక్ష్యం మానవ తప్పిదాలతోనే రోడ్డు ప్రమాదాలు జరిగి వారు, వారి కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమవుతుందని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, డీటీసీ శ్రీధర్, డీయస్పీ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం నాలుగోరోజు ఆర్టీఓ శివారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీఓ కార్యాలయం వద్ద 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే, డీటీసీ, డీయస్పీ పాల్గొని లారీ యజమానులు, డ్రైవర్‌లు, క్లీనర్‌లకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరిగిపోతుందన్నారు. ఈ ప్రమాదాల్లో ఎక్కువగా యువకులైన 18 సంవత్సరాల నుంచి 21 సంవత్సరాల్లోపు వారే మృతి చెందుతున్నారన్నారు. తల్లిదండ్రులు బాధ్యత వహించాలన్నారు. పిల్లలకు 18 సంవత్సరాలు రాకముందే బైకులు కొనిచ్చి వారి జీవితంతో ఆడుకుంటున్నారన్నారు. ఇటువంటి తల్లిదండ్రులపై కేసులు పెట్టాలన్నారు. నిబంధనల ప్రకారంగా వాహనానికి వ్యక్తికి సంబంధించిన రికార్డులు ఉండాలన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఎదుటి వారికి, తనకు ఇన్సూరెన్స్ వల్ల వారి కుటుంబ సభ్యులకు ఆసరాగా ఉంటుందన్నారు. ప్రమాదంలో కొంతమంది గాయాలపాలై మంచాన పడుతున్నారన్నారు. ఇలాంటి సమస్యలను అధిగమించేందు నియమ, నిబంధనలు పాటిస్తే రహదారి ప్రమాదాలను కొంతమేర తగ్గించవచ్చన్నారు. ప్రతి వాహనదారుడు కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకుని రహదారిపై సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలన్నారు. 2020-21 సంవత్సరానికి కర్నూలు జిల్లాలో 1185 మందికి రోడ్డు ప్రమాదాలు జరిగాయని, 620 మంది మరణించారని, 1300 మంది క్షతగాత్రులుగా ఉన్నారని డీటీసీ తెలిపారు. అలాగే 2021-22 నవంబర్ వరు 852 మంది రోడ్డు ప్రమాదాలు గాయపడగా 800 మంది క్షతగాత్రులుగా ఉన్నారని, 400 మంది రోడ్డు ప్రమాదాలు గాయపడగా 800 మంది క్షతగాత్రులుగా ఉన్నారని, 400 మంది మృతిచెందారన్నారు. భారతదేశంలో 4 లక్షల మంది, రాష్ట్రంలో 20 వేల మంది రోడ్డు ప్రమాదంలో ప్రతియేటా చనిపోతున్నారన్నారు. ఇందులో అతివేగం, రోడ్డు సరిగా లేకపోవడం వల్ల, వర్షాకాలంలో వైఫర్ పనిచేయకపోవడం, చలికాలంలో మంచు ఉండడం తదితర సమస్యలతో మరణించారని తెలిపారు. దీంతో ప్రతిఒక్క వాహనదారుడు ఆలస్యమైనా గమ్యాన్ని చేరేందుకు ప్రాణంకన్నా ఏదీ ముఖ్యం కాదన్న విషయాన్ని తెలుసుకుని జాగ్రత్తగా వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సిసిరాదీప్తి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి, ఇన్సూరెన్స్ అధికారి మూర్తి, వైసీపీ పట్టణ గౌరవాధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి, లారీ అసోసియేషన్ అధ్యక్షుడు బుసిరెడ్డి, లారీ ఓనర్‌లు, డ్రైవర్‌లు పాల్గొన్నారు.

## అమ్మా....నాన్న....నేను మీకు భారమయ్యానా!

- గ్రహణమొర్రితో పుట్టానని నన్ను వదిలేసి వెళ్లారా...
- నేనేం పాపం చేశాను..ఆసుపత్రిలోనే వదిలేసిన తల్లిదండ్రులు



**నంద్యాల విద్య, జనవరి 21, ప్రభాతవార్త:** మానవత్వం మంటకలిసింది...ప్రేమ దయ దాక్షిణ్యం లేని వారి వ్యక్తిత్వం వల్ల ఓ చిన్నారి ఆసుపత్రిలోనే వదిలివేసిన సంఘటన జరిగింది. నవమాసాలు మోసి కన్నతల్లిదండ్రులు తన చిన్నారిని గ్రహణమొర్రితో పుట్టిందనే నెపంతో నంద్యాల పట్టణంలోని రఫా ఆసుపత్రిలో వదిలేసిన సంఘట. ప్రస్తుతం గ్రహణమొర్రికి సంబంధించి ఉచిత అపరేషన్ల ద్వారా బాగుచేసిన సంఘటనలు అనేకం జరుగుతున్నాయి. పసికందును గ్రహణమొర్రితో పుట్టిందనే కారణంతో ఇలా వదిలివెళ్లడం సభ్యసమాజంలో తల్లిదండ్రులు తలదించుకోవాల్సిన పరిస్థితి తెచ్చుకున్నారు. తల్లిండ్రులు ఉండికూడ అనాధగా ఇతరుల దగ్గర ఉండడం ఆతల్లి మనసు ఎంత కాఠిన్యంతో అర్థమవుతుంది. ఈఆసుపత్రి సిబ్బంది ఐసిడిఎస్ పిడి లీలావతికి విషయం తెలపగా ఆమె జిల్లా బాలల సంరక్షణ అధికారి పి శారదా, అర్బన్ సిడిపిఓ చంద్రకళ ద్వారా ఈ చిన్నారిని కర్నూలులోని బాలికా సంరక్షణ అధికారి కెఎల్‌ఆర్‌కె కుమారి సంరక్షణలో ఉంచారు. ఈపాప పేరు ప్రకృతి అని నామకరణం పెట్టారు. ఈబాలికకు సంబంధించిన ఆసుపత్రిలో వదిలిన వెళ్లిన చిన్నారిని అంగన్‌వాడీ, హెల్పర్,ఆయా, సచివాలయ వాలంటరీ ద్వారా ఈచిన్నారి చైల్డ్‌వేల్ఫేర్ సంరక్షణలో ఉంచారు. ఈబాలిక సంబంధించిన తల్లిదండ్రులు, బంధువులు ఏవరైనా ఉన్నయేడల వారు వచ్చి వారి వద్ద అధారాలతో స్త్రీశిశు సంక్షేమ అధికారులతో కలిసి వారికి సంబంధించిన బాలికను తీసుకొని పోవాలని అధికారులు కోరుతున్నారు. ఒకవేళ ఆ బాలికక కొరకు ఏవరు రానియేడల 30 రోజుల తరువాత బాలికను చైల్డ్‌వేల్ఫేర్ కమిటీ తీర్మాణం మేరకు అనాధగా నిర్ణయించి చట్టప్రకారం దత్తత కొరకు అన్‌లైన్ నందు కోరియున్నవారికి సీనియార్టీ ప్రకారం నియమ నిబంధనల మేరకు వారికి అప్పగించడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

## రాష్ట్రంలో గాడి తప్పిన పాలన..

- ప్రభుత్వ ఉద్యోగులు విశ్వాసం కోల్పోయిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు



**కర్నూలు క్రైమ్, జనవరి, 21, ప్రభాతవార్త :** మన రాష్ట్రంలో రాక్షస పాలనతో పరిపాలన గాడి తప్పిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల గిడుగు రుద్రరాజు విమర్శించారు. శనివారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన కర్నూలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సమర్థవంతమైన అధికారులు ఉన్నప్పటికీ సలహాదారులను నియమించి ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారన్నారు. రాష్ట్రం ఆర్థిక సం క్షోభంలో కొట్టుమిట్టాడుతుందని ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రచారాలకే పరిమితమయ్యాయని రాష్ట్ర ప్రభుత్వానికి రోజు కోర్టులు మొట్టికాయలు వేస్తున్న ముఖ్యమంత్రి చీకటి జీవోలు విడుదల చేస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగులు జీతాల కోసం రాష్ట్ర గవర్నర్ను కలవడం దేశ చరిత్రలో మొదటిసారి అవి ఉద్యోగులు నెల జీతాలు అందగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి ప్రదాన రాజకీయ ప్రత్యర్థి వైసిపి ప్రభుత్వ అని జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అన్యాయాలు అరాచక పాలనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ్యమంత్రి మీద వారి మంత్రివర్గం మీద విశ్వాసం లేక జీతాల కోసం గవర్నర్ను కలిశారని రాష్ట్రంలోరైతుల సమస్యలపై ఆనాటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆలోచన మేరకు ఆదేశాల మేరకు ఉచిత విద్యుత్ ఇస్తే నేడు రైతులకు మీటర్ల బిగించడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. వైసిపి పాలనతో ప్రజలు విసిగిపోయారని ఎప్పుడెప్పుడు గద్దె దింపాలని చూస్తున్నారని వచ్చే ఎన్నికలలో వీరికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్ ఇన్చార్జీలు ఆదోని నీలకంఠప్ప ఎమ్మిగనూరు కె లక్ష్మీనారాయణ రెడ్డి మొదలగు వారు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఇంటి లబ్దిదారులను అప్పులపాలు చేస్తే సహించం-సిపిఐ



**వెల్దుర్తి,జనవరి21,ప్రభాతవార్త :** జగనన్న ఇంటి లబ్దిదారులను అప్పులపాలు చేస్తే సహించమని సిపిఐ జిల్లాకార్యవర్గసభు ్యడు జగన్నాథం అన్నారు.వెల్దుర్తి మండల సిపిఐ కార్యదర్శి టి.క్రిష్ణ అధ్యక్షతన శనివారం ఆయన ఎస్సీ కాలనీలో జగనన్న ఇంటి నిర్మాణాలను పరిశీలించారు.జగనన్న ఇంటి లబ్దిదారులతో ఆయన మాట్లాడి సంతకాల సేకరణ చేశారు.వారితో ఆయన మాట్లాడారు.తమకు ప్రభుత్వం ఇస్తున్న నగదు సరిపోవడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇంటి నిర్మాణానికి నగదు పెంచాలని,ఇసుక,స్టీల్,సిమెంట్‌ను ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17 నుంచి 30వ తేది వరకు సంతకాల సేకరణ నిర్వహిస్తున్నామన్నారు.ఫిబ్రవరి 6న జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా ఉందన్నారు.ఫిబ్రవరి 22న ఛలో విజయవాడ కార్యక్రమం చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమానికి ఎకు ్కవ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.ఈ కార ్యక్రమంలో వెల్దుర్తి మండల సిపిఐ కార్యదర్శి టి.క్రిష్ణ,సిపిఐ జిల్లా ,మండల నాయకులు నాగమద్దయ్య, గిరి,బాలరాజు,మాధవక్రిష్ణ,డి.రాజు,వెంకటేశ్వర్లు, మాధవస్వామి,రామాంజనేయులు,అనిల్,ఎల్లప్ప,రామాంజనేయులు,చిలిపిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి



**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**

**వెల్దుర్తి,జనవరి21,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖాదర్‌బాష శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజుతో విన్నవించారు.కర్నూలు నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలిశారు.వెల్దుర్తి మండలంలో డిగ్రీ కళాశాల,మహిళ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు.నిరుపేద వృద్దులకు ఆంక్షలు లేకుండా ఆగిన ఫించన్‌ను పునరుద్దరించాలన్నారు.రైతులకు ప్రతినెల రూ.5వేల రుపాయల ఫించన్‌ను ఏర్పాటు చేయాలన్నారు.హంద్రీనీవా కాలువ నుంచి పంట కాలువలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలన్నారు.నిరుపేద రైతుల పంట రుణాలు రద్దు చేసేందుకు కృషి చేయాలన్నారు.తదితర సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని దృష్టికి తీసుకుపోయాడు.ఆయన ఈ సమస్యలపై స్పందించి నిరుపేదల బాగు కోసం పోరాడేది కా ంగ్రెస్ పార్టీయే నన్నారు.ఈ సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు.సమస్యల పరిష్కారానికి పోరాడుతామన్నారు.

## రైతుసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- జగనన్న ప్రభుత్వమంటేనే సంక్షేమం - ఎమ్మెల్యే శిల్పా**



**నంద్యాల రూరల్, జనవరి 21, ప్రభాతవార్తః** వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజల్లో సంక్షేమమంటే ఏమిటో తెలిసిందని, రైతు భరోసా కేంద్రాల ద్వారా సచివాలయాల ద్వారా పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తు దేశంలోనే అత్యున్నత ఆంధ్రప్రదేశ్ అంటే ఇతర రాష్ట్రాలు చూసే పరిస్థితి ఏర్పడిందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల మండలం మిట్నాల సచివాలయ పరిధిలోని బి శివరామపురం, రామూర్తినగర్ గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాలో పాల్గొన్నారు. ఉదయం 6 గంటలకు గ్రామానికి చేరుకున్న ప్రజలు స్వాగతం పలికారు. చలిని సైతం లెక్కచేయక సూర్యోదయం రాకమునుపే చల్లని మనసుతో అప్యాయంగా పలకరిస్తు జగనన్న ప్రభుత్వం మీకోసం ఉందని భరోసా కల్పిస్తు సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి నాయకులు ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే వచ్చే టిడిపి నాయకులనుప్రజలు దూరంగా పెట్టాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్న వైసీపీ పార్టీని నంద్యాలో మరోసారి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి ప్రభాకర్, సర ్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, ఎంపిడిఓ భాస్కర్, వైసీపీ నాయకులు చిన్న తిరుపాల్‌రెడ్డి, గాలి సురేంద్రారెడ్డి, బాల్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఇంటిస్థలాలు చూపాలి

**నంద్యాల హాస్పటల్, జనవరి 21, ప్రభా తవార్తః** నంద్యాల పట్టణంలోని సలీం నగర్‌లో సిపిఐ పట్టణ సమితి అధ్వర్య ంలో ఇంటింటికి తిరిగి జగనన్న కాలనీ లు ఏర్పాటు చేశారా, అందులో పేర్లు నమోదు అయిన వారికి ఇంటిస్థలం చూపించారా అని అడగడం జరిగింది. ఇంటిస్థలం వచ్చింది కానీ స్థలం చూపలేదని చెప్పిన వారితో సంతకాలు తీసుకొని ఫిబ్రవరి 6న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించడం జరుగుతుందని అందులో పాల్గొనాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్న, సలీం నగర్ కార్యదర్శి, సహాయ కార్యదర్శులు భూమిని శ్రీనివాసులు, సుబ్బరాయుడు, కలాం బాషలు తెలిపారు. టిడ్కో గృహాలను అర్భాటంగా మంత్రి వచ్చి బాధితులకు ఇస్తామని పిలిచి కొన్ని గృహాలు ఇచ్చి ప్రచారంచేయడం జరిగింది కానీ అక్కడ వసతులు లేక వారు కూడ గృహాల్లో చేరలేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రచారాలకు పరిమితం కాకుండా నంద్యాల పట్టణంలో జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి అన్‌లైన్‌లో పేరునమోదు అయిన బాధితులకు ఇవ్వాలన్నారు.

## 74వ గణతంత్ర రిపబ్లిక్ వేడుకలను ఘనంగా నిర్వహించండి

**నంద్యాల, జనవరి 21, ప్రభాతవార్తః**

74వ భారత గణతంత్ర దినోత్సవ పండుగ వాతావరణంలో వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను అదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈసందర ్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పట్టణంలోని స్థానిక డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. గత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తలెత్తిన లోపాలను దృష్టిలో వుంచుకొని ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా వేడుకల నిర్వహణపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. అధికారులకు అప్పగించిన విధులను ఇప్పటి నుంచి ప్రారంభించి 25వ తేదిలోగ పూర్తిచేసేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆహ్వానపత్రికలను ప్రోటోకాల్ ప్రకారం ముందుగా పంపించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆర్డీఓను అదేశించారు. జాతీయ పతాకావిష్కరణ వేదిక బ్యాక్‌డ్రాప్, సీటింగ్ తదితర ఏర్పాట్లు చూడాలన్నారు. దేశభక్తి ఉట్టిపడేలా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డిఇఓను అదేశించారు. నవరత్నాల అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వ్యవసాయం, డిఆర్‌డిఏ, హౌసింగ్, వైద్యం, డ్వామా తదితర అన్ని సంక్షేమశాఖల అభివృద్ధి శకటాల ప్రదర్శన అకర్శణీయంగా అందరిని అకట్టుకునేలా ఉండాలన్నారు. అత్యంత ఉత్తమసేవలు అందించిన ఉద్యోగులకు,ప్ర శంస పత్రాల జారీకి జాబితా పంపాలని అధికారులను అదేశించారు. కార్యక్రమంలో డిఆర్వో పుల్లయ్య, అడిషనల్ ఎస్పీ రమణ, ఆర్డీఓ శ్రీనివాసులు, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.



## తెలుగుగంగ 3, 4 బ్లాక్‌లను పరిశీలించిన డిఇ వెంకటేశ్వర్లు



పంట కాల్వలను పరిశీలిస్తున్న డిఇ వెంకటేశ్వర్లు

**నంద్యాల రూరల్, జనవరి 21, ప్రభాతవార్తః** మండలంలోని తెలుగుగంగ 3, 4 బ్లాక్‌లను శనివారం డిఇ వెంకటేశ్వర్లు పరిశీలించారు. అనంతరం సంతజూటూరు గ్రామంలో 3 బ్లాక్ వద్దకు చేరి పంటకాల్వను పరిశీలించి రైతులతో చర్చించారు. ఈసందర్భంగా రైతులు డిఇతో విడతల వారిగా నీరు వదలడం ద్వారా వేసిన వరినాట్లు దెబ్బతింటున్నాయని, వరినాటు వేయడానికి 300 ఎరాలు సిద్దంగా ఉందని, నీరు లేకపోవడం దమ్ముచేయలేదని రైతులు వాపోయారు. మళ్లి జనవరి 26 నుంచి ఫిబ్రవరి 3 వరకు నీటిని బంద్ చేస్తున్నారని కాల్వలకు నీరు బంద్‌కాకుండా చూడాలని విడతల వారిగా కాకుండా రెగ్యులర్‌గా నీరు వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని ఏప్రిల్ చివరి వరకు కాల్వలకు నీరు వదలాలని 3, 4 బ్లాక్‌ల కింద 10 గ్రామాలు ఉన్నాయని, చివరి ఆయకట్టువరుకు పంటలు నీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.డిఇని రైతులు కోరగా నీరు రెగు ్యలర్‌గా వదలడం నా పరిధి కాదని ఎస్ఈని కలువాలని తెలిపారని రైతులు తెలిపారు. ఈకార్యక్రమంలో ముమ్మడి నాగేంద్రారెడ్డి, శివరామిరెడ్డి, పక్కీరెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీను, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 'శనగ పంటలో పంటకోత ప్రయోగం ..'



**కొలిమిగుండ్ల, జనవరి 21, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కొలిమిగుండ్ల సమీపంలోని రైతు గాండ్ల క్రిష్ణవేణి శనగ పంట పొలంలో ఏఎస్ఓ రామిరెడ్డి ఆధ్వర్యంలో పంట కోత ప్రయోగం నిర్వహించారు. 25చదరపు మీటర్లకు సంభందించి 1.64కేజీలు దిగుబడి లభించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిశీలకులు ప్రసాదరెడ్డి హాజరై పంటకోత ప్రయోగాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఇఓ నాగరాజు, విఆర్ఓ బార్గవి, గ్రామ వ్యవసాయ సహాయకులు వనిత, సుబ్రమణ్యం, రైతులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల అభివృద్ధి బాట యువగళం



**పత్తికొండ,జనవరి 21,ప్రభాతవార్త :** తెలుగు ప్రజల అభివృద్ధి బాట యువగళం అని టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి గుడిసె నరసింహులు యాదవ్ అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 4వేల కి.మీ,400రోజులు యువగళం పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. కుప్పం నుండి ఇచ్చాపురం వరకు ఎన్‌టిఆర్ ఆశయాలు,చంద్రబాబు ఆలోచనలతో యువగళం పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ తరుణంలో వైసిపి ప్రభుత్వం సోషల్ మీడియాలో విషం చిమ్మడం మరియు పాదయాత్రకు ఇంతవరకు కూడా అనుమతి ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే అనుమతి ఇవ్వాలని కోరారు.

## జాతీయ రహదారి పనులపై అరా -జేసి నిశాంతి



**నంద్యాల రూరల్, జనవరి 21, ప్రభాతవార్తః** బండిఆత్మకూరు మండలంలోని 167 కె జాతీయ రహదారిలో జరుగుతున్న సర్వేపనులను శనివారం జేసి నిశాంతి పరిశీలించారు. మండలంలో జాతీయ రహదారి ఏఏ గ్రామాలమీదుగా వెళ్తుందో తహశీల్దార్ ఉమా రాణిని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా సర్వేలను పకడ ్బందిగా చేయాలని సూచించారు. ఏ రైతుకూడ నష్ట పోకుండా, సర్వేలో జాప్యం లేకుండా చూడాలని మండల అధికారులకు తెలిపారు. ఏ కోడూరు, పార్నపల్లె గ్రామాల మధ్యలో జాతీయ రహదారి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఉమరాణి, ఆర్ఐ సుప్రియ, విఆర్ఓఆదిశేషయ్య, మండల సర్వేయర్‌శివప్రసాద్‌విర్ఏలు అరుణ్, మహానందిలు పాల్గొన్నారు.

## సుబ్రమణ్యేశ్వరుడికి అమావాస్య పూజలు

**మద్దికెర,జనవరి 21,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో వెలసిన శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామికి శనివారం అమావాస్య కావడంతో భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఎస్‌వి విజయప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు స్వామి వారికి అభిషేకాలు,అర్చనలు, విశేష పూజలు చేశారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు.



## 'రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు ..'

**కొలిమిగుండ్ల, జనవరి 21, ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాలలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డి పెర్కొన్నారు. ఈమేరకు శనివారం వాహన చోదకులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు సేఫ్టీ నిభంధనలు తప్పక పాటించాలని సూచించారు. ముఖ్యంగా టూవీలర్ వాహన చోదకులు హెల్మెట్ తప ్పనిసరిగా వాడాలని సూచించారు. మరోవైపు రోడ్డు భద్రతా వారోత్సవాల్లో బాగంగా ప్రమాదాల నివారణ కోసం కొలిమిగుండ్ల సమీపంలోని జమ్ములమడుగు సర్కిల్ వద్ద స్పీడు నియంత్రణ కోసం ప్రత్యేక బారికేడ్లు ఏర్పాటు చేశారు. ప్రతి వాహన చోదకుడు నిభంధనలు పాటించి, ప్రమాదాలకు దూరంగా వుండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మహబూబ్‌వలి పాల్గొన్నారు.

## బాలబాలికలు బయోమెట్రిక్ అప్‌డేట్ సచివాలయాల్లో చేసుకోండి - ఎంపిడిఓ పార్థసారథి

**పత్తికొండ,జనవరి 21,ప్రభాతవార్త :** బాలబాలికలు బయోమెట్రిక్ అప్‌డేట్ సచివాలయాల్లో చేసుకోవాలని ఎంపిడిఓ పార్థసారథి అన్నారు. శనివారం పట్టణంలోని సచివాలయం-1 పరిధిలోని ఎంపిపి (సెంట్రల్ స్కూల్) మరియు సచివాలయం-2 పరిధిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆధార్ కేంద్రాలను తనిఖీ చేశారు. కొత్తగా ఆధార్ నమోదు,5-15 సం॥లలోపు బాలబాలికలు ఇంటి చిరునామా,మొబైల్ నంబర్,ఫోటో మార్పుతో పాటు వేలిముద్రలు బయోమెట్రిక్ అప్‌డేట్ సేవలను ఈ కేంద్రాల్లో సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ తెలియజేశారు.

## రైస్‌కార్డు కోసం కన్నీటి పర్యాంతం

**మద్దికెర,జనవరి 21,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెరవలి గ్రామానికి చెందిన వినోద్,వరలక్ష్మిలకు గత 4సం॥ల క్రితం వివాహం జరిగింది. బతుకుతెరువు కోసం వెళ్లిన వినోద్ హైదరాబాద్‌లో జీవనం కొనసాగించి వివాహం తర్వాత స్వగ్రామంలో నివసిస్తున్నాడు. రైస్ కార్డు కోసం అష్టకష్టాలు పడుతూ గత 3సం॥ల నుండి వాలంటరీ దగ్గర సమస్యను మొరపెట్టుకున్నప్పటికీ కనుకరించడం లేదు. ప్రస్తుతం నూతన కార్డు కోసం సచివాలయం దగ్గరికి వెళ్లి అడుగగా వివాహ ధృవీకరణ పత్రం కావాలని అనడంతో కంగుతిన్నాడు. గత 4సం॥ల నుండి వాలంటరీకి విషయం చెప్పి ఉంటే బాగుండేది. ప్రస్తుతం ఇప్పుడు వివాహ ధృవీకరణ పత్రం రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు వెళ్లి తీసుకోవాలంటే వేలకు వేలు ఖర్చు పెట్టి తీసుకురావాలంటే నాకు అంత స్థోమత లేదని లబోదిబోమంటూ కన్నీటి పర్యాంతమయ్యాడు.

## మల్లన్న నీ చెంత ఇదేమి చోద్యం సామి





**(మొదటి పేజీ తరువాయి)** శ్రీశైలం మల్లన్న చెంత ధర్మం ప్రకారం నడచి మల్లన్న ఆదాయంకు కృషి,అభివృద్ధికి నాందిపలుకుతామని చేసిన ప్రమాణాలకు తూట్లు పోడుస్తూ శ్రీశైలం దర్మకర్తల తెరచాటు అడియో లీకులపై స్థానికులను,భక్తులను కలవరపెడుతున్నాయి.దర్మకర్తలు ఆయా విభాలల్లో తనిఖీల పెరుతో సందర్శించి దేవస్థాన ఉద్యోగులను సైతం ఇబ్బందులకు గురిచేస్తున్నారనే గుసగుసలు ఉద్యోగుల్లో గుప్పుమంటున్నాయి.దర్మకర్తలు సేవాభావంతో పనిచేయాల్సింది పోయి ఇటువంటి కార్యకలపాలకు పాల్పడటం గమనార్హం.శ్రీగిరి క్షేత్రంలో ఇటివలి కాలంలో దర్మకర్తల మండలి ఆద్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి లడ్డూ తయారిలో రమారమి రూ.42 లక్షల మేర అవినీతి,అక్రమాలు జరిగాయాని వెల్లడిపరచిన నేపధ్యాంలో ఆదికాస్త మరువక మునుపే మరో వివాదం సభ్యురాలు దర్శనాల ఆదాయంపై అడియో లీకులు క్షేతంలో దుమారం రెపుతున్నాయి.దేవస్థానం వర్సస్ ధర్మకర్తల మండలి లోగుట్టు వివాదాలు ఇంకేన్ని వెలుగు చూస్తాయో వెచి చూడాల్సి ఉంది.

## విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

**- మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎంపీడీఓ**

**మిడుతూరు, జనవరి21, ప్రభాతవార్త ;** విధుల పట్ల అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఎంపీడీఓ విజయసింహారెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు మండలంలోని బిలకలగూడూరు గ్రామ సచివాలయం, మొబైల్ ఆధార్ సెంటర్, ఎంపీయూపీ స్కూల్‌ను శనివారం ఎంపీడీఓ విజయసింహారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ అందరూ తప్పకుండా విధులకు సమయానికి హాజరుకావాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని ఆదేశించారు. వాలంటీర్‌లతో కూడా వారంలో మూడు రోజులు బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని, పీఎం జేఏవై ఈకేవైసీ మండలవ్యాప్తంగా మందకొడిగా సాగుతుందని సోమవారంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు. సచివాలయంలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ఎంపీయూపీ స్కూల్‌ను సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందిస్తున్నారా లేదా అని టీచర్స్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే మొబైల్ ఆధార్ సెంటర్‌ను తనిఖీ చేశారు. ప్రజలందరూ మొబైల్ ఆధార్‌సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## 24న కోడుమూరుకు కేంద్ర మంత్రి రాక

**కోడుమూరు,జనవరి 21, ప్రభాతవార్త ః** కోడుమూరు పట్టణానికి ఈ నెల 24వ తేదిన కేంద్ర టెలికాం శాఖామంత్రి దేవాన్స్‌చౌహ వస్తున్నట్లు కోడుమూరు బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మీసాల ప్రేమకుమార్ తెలిపారు. శనివారం స్థానిక బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి బూత్‌కమిటీల అధ్యక్షులతో జరిగే సమీక్షా సమావేశానికి కేంద్ర మంత్రి హాజరవుతున్నారన్నారు. స్థానిక వాసవీకన్యాకాపరమేశ్వరీదేవి కళ్యాణ మండపంలో జరిగే ఈ సమీక్షకు మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి వెంకటేశ్వర్లు, జిల్లా స్థాయిలోని బిజెపి క్యాడర్ ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి ప్రధానకార్యదర్శి నరసింహ వర్మ,స్థానిక బిజెపి నాయకులు సురేంద్ర,నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**బిజెపిలో చేరనున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు ః** కోడుమూరు ఆర్యవైశ్య సంఘం నాయకులు లింగం బాలక్రిష్ణయ్య కేంద్రమంత్రి సమక్షంలో బిజెపిలో చేరుతున్నట్లు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ మీసాల ప్రేమకుమార్ తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు, ముందుగా సంస్థాగతంగా పార్టీ క్యాడర్‌ను అభివృద్ధి చేసే దిశలా ప్రణాళికలు తయారు చేసుకుంటున్నామన్నారు.

## కృత్రిమ ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**-విత్తనాలు, ఎరువుల దుకాణాలపై విస్తృతంగా దాడులు చేపట్టాలి**



**నంద్యాల, జనవరి 21, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లాలో కృత్రిమ రసాయనిక ఎరువుల కొరత సృష్టించే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ వ్యవసాయ అధికారులను అదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ వంగాల భరత్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ కృత్రిమ ఎరువుల కొరత, నకిలీ విత్తనాల విక్రయం నిర్వహించే ఎరువుల దుకాణాలపై విస్తృతంగా దాడులు చేపట్టాలని అధికారులను అదేశించారు. నకిలీ విత్తనాలు, యూరియా, ఎరువుల కొరతపై ప్రతిరోజు వార్తపత్రికల్లో వస్తున్న కథనాల నేపధ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా దాడులు నిర్వహించాలన్నారు. రబీ సీజన్‌లో 3,26,296 సాగు అవుతుండగా ఇప్పటి వరకు 2,18,443 ఎకరాలకు మాత్రమే ఈక్రాఫ్ బుకింగ్ జరిగిందని మిగిలిన పంటలకు ఈక్రాప్ బుకింగ్ వేగవంతం చేయాలని అధికారులను అదేశించారు. పిఎం కిసాన్ ఆర్థికసహానికి సంబంధించి పెండింగ్‌లో వున్న 33,190 మంది రైతులకు ఈకెవైసీ వెంటనే పూర్తిచేయాలన్నారు. రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సరఫరా చేయాలని తెలిపారు. జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ వంగాల భరత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈపంట నమోదుపై రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. ఖరీఫ్‌కాలానికి సంబంధించి అకౌంట్‌లో డబ్బులు పడని రైతుల ఖాతాల వివరాలు సేకరించాలన్నారు. రైతుల నుంచి శెనగల కొనుగోలుకు కేంద్రాలు ఏర్పాటుచేయాలని మార్క్‌ఫెడ్ అధికారులకు సూచించారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి మాట్లాడుతూ గోస్పాడు మండలంలో ఆత్మహత్యచేసుకున్న రైతులకు ఇప్పటివరకు పరిహారం అందించలేదని ఎందుకు పంపలేదని జిల్లా వ్యవసాయ అధికారిని ప్రశించారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించామని వ్యవసాయ అధికారి పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మృత్యువాతపడ్డ వ్యక్తి

**మద్దికెర,జనవరి 21,ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు వ్యక్తి మృత్యువాత పడ్డ సంఘటన చోటుచేసుకుంది. వివరాల మేరకు మండల పరిధిలోని అగ్రహారం గ్రామానికి చెందిన రవిప్రకాష్‌రెడ్డి(40) జీవనోపాధి కోసం కర్నూల్ దగ్గరున్న ఉల్చాలలో నివసిస్తూ జీవనం గడుపుతున్నాడు. శుక్రవారం ఇంటిసమీపంలో నూతన కాలువల నిర్మాణం చేపడుతున్నారు. అందులో రవిప్రకాష్‌రెడ్డి కాలుజారి కిందపడి అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. హుటాహుటిన దగ్గరలో ఉన్న వైద్యశాలకు తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. శనివారం మృతుడు రవిప్రకాష్‌రెడ్డి స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య,కుమారుడు ఉన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పూర్వ విద్యార్థులు(10 తరగతి స్నేహితులు) ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## సంతెకూడ్లూరులో పల్లెనిద్ర

**ఆదోని రూరల్,జనవరి 21,ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఐపిఎస్ ఉత్తర్వుల మేరకు శనివారం మండల పరిధిలోని సంతెకూడ్లూరు గ్రామంలో తాలుక సిఐ మహేశ్వరరెడ్డి,ఇస్వి ఎస్ఐ విజయలక్ష్మిలు పల్లెనిద్ర చేశారు. పల్లెనిద్రలో భాగంగా గ్రామంలోని సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎవ్వరు కూడా గొడవలకు వెళ్లకుండ అన్నదమ్ముల వలె కలిసిమెలిసి జీవించాలన్నారు. తమ పిల్లలను బాగా చదివించుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించేలా చేయాలని సూచించారు. వీరివెంట పలువురు పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్తిన

**తుగ్గలి,జనవరి 21,ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో జరుగుతున్న శవాసప్ప స్వామి ఉరుసు సందర్బంగా ఆ గ్రామ టిడిపి నాయకులతో కలిసి టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్రాముడు,సర్పంచ్ గౌరవ సలహాదారుడు వెంకటపతి, మాజీ ఎంపిపి కొమ్ము వెంకటేష్‌లు శవాసప్ప స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మా భాష,సత్తార్‌లతో పాటు మరింతమంది తెదేపా నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

## రైతు సంఘం డైరీ ఆవిష్కరణ

**కోడుమూరు,జనవరి 21, ప్రభాతవార్త ః** స్థానిక తాహశీల్దార్ కార్యాలయంలో శనివారం రైతు సంఘం డైరీని తాహశీల్దార్ శేషఫణి ఆవిష్కరించారు. స్థానిక సిపిఐ పార్టీ అనుబంధ సంస్థ వ్యవసాయ రైతు,కార్మిక సంఘం ప్రతినిధులు అందజేసిన రైతు సంఘం డైరీలను రెవెన్యూ అధికారులచే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాహశీల్దార్ శేషఫణి మాట్లాడుతూ రైతు సంఘం డైరీలో రైతులుకు ఉపయోగపడే పంటలపై సశ్యరక్షణ చర్యల ఆవిశ్యకృతలు గురిపించి వివరించడం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇలాంటి డైరీలను ముద్రించి రైతులకు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు రామాంజినేయులు,ఎల్లప్ప,నారాయణ, సిపిఐ మండల కార్యదర్శి బి.రాజు,రాముడు తదితరులు పాల్గొన్నారు.

## పంచాక్షరి జపయజ్ఞం మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**బనగానపల్లె, జనవరి21, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ఎర్రమల్ల కొండల్లో స్వయంభుగా వెలసిన ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం తీర్థయాత్ర మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పాణి రుద్రయాగ సహిత ప్రయుత పంచాక్షరి జపయజ్ఞ మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లాకు చెందిన శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వరశర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో జరిగిన ఈ జపయజ్ఞ మహోత్సవంలో పాణ్యం ఎమ్మెల్యే,తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్,యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి నిత్యాన్నదా సంస్థ వ్యవస్థాపకులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.లోకకళ్యాణార్థమై యాగంటి క్షేత్రంలో నిర్వహించిన ఈ యాగంలో ముందుగా అమ్మవారికి తీర్థస్నానం,ఊరేగింపు స్వామివారి దర్శనం,అనంతరం పాణి రుద్రయాగం ప్రయుత పంచాక్షరి జపయజ్ఞం మహాహారతి,మహాదాశీర్వచనం,మహా ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ పంచాక్షరి జపయజ్ఞ మహోత్సవం నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు,భక్తులకు అన్నదాన వితరణ,ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఇచ్చిన సహకారం పట్ల బ్రహ్మశ్రీ శ్రీ ఉమామహేశ్వరస్వామి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ దొనపాటి యాగంటిరెడ్డి,శ్రీ ఉమామహేశ్వరస్వామి నిత్యాన్నదాన సత్రం ప్రధాన కార్యదర్శి దస్తగిరిరెడ్డి,ట్రెజరర్ వై.రామారెడ్డి,యాగంటిపల్లె బండి బ్రహ్మానందరెడ్డి,పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి,పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.



స్వామివారి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

## శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు



స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆయలం వెలుపల ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు

**బనగానపల్లె, జనవరి21, ప్రభాతవార్త:** మాస శివరాత్రి మాస అమావాస్య సందర్భంగా ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జునస్వామి వారిని బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి కాటసాని జయమ్మ దంపతులు స్వామిఅమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి కాటసాని జయమ్మలు మాట్లాడుతూ ద్వాదశ జ్యోతిర్లింగాలలో రెండవ జ్యోతిర్లింగం మరియు అష్టదశ శక్తిపీఠాలలో ఆరవ శక్తిపీఠమైనా శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామివారిని శనివారం మాస శివరాత్రి,మాస అమావాస్య రెండు కూడా కలిసి రావడం జరిగిందని కావునా శైవక్షేత్రంలో స్వామివారిని మరియు కాలభైరవుడిని దర్శించుకుంటే కోరుకున్న కోర్కెలు ఫలిస్తాయని పురాణాల్లో చెప్పడం జరిగిందని అందులో భాగంగానే శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జునస్వామివార్లను దర్శించుకోవడం జరిగిందని వారు తెలిపారు.బనగానపల్లె నియోజకవర్గ ప్రజలతోపాటు రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అలాగే నిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన పరిపాలనలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు కోరుకోవడం జరిగిందని వారు చెప్పారు.

## మహిమాన్వితుడు..గంజహళ్ళి బడేసాహెబ్

**గోనెగండ్ల జనవరి 21 ప్రభాతవార్త :** కులమతాలకు అతీతంగా..భక్తుల గుండెల్లో మహిమాన్వితుడుగా విరాజిలుతున్న గంజహళ్ళి శ్రీశ్రీశ్రీ మహాత్మ బడేసాహెబ్‌స్వామి వారికి అమవాస్య ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.అమవాస్య రోజున పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఫాతేహాలు నిర్వహించుకోని రాత్రి నిద్రా చేస్తే మంచిదని భక్తులు నమ్ముతరు. మహాత్మ బడేసాహెబ్‌స్వామి చిన్న వయస్సు నుంచే నమ్మశక్యం కాని మహిమలు చూపించేవారని భక్తులు పెర్కొంటారు.బడేసాహెబ్‌స్వామి తాను ఉన్నచోటి ను ంచే ప్రముఖ్య పుణ్యక్షేత్రలను భక్తులకు చూపించే వారని ,ఎన్నో మహిమలు చుపించి భక్తులను మైమరింపిచేవారని దర్గా పీఠధిపతులు, దర్గా కమిటీ గౌవర అధ్యక్షులు,స్వాముల వారి మునిమనవడు సయ్యద్ ముగ్దోల్ గ్రామా పెద్దలు తెలిపారు.ఇక్కడకి వచ్చే వేలది భక్తులకు ప్రతి గురువారం ఉచితంగా అన్నదానం కార్యక్రమం చెపడుతారు. అలాగే ప్రతి అమవాస్య రోజున భక్తులకు ఉచిత అన్నదానం చేస్తున్నాట్లు దర్గా నిర్వహకులు తెలిపారు.

## భూ సర్వేతో రైతులకు మేలు జరుగుతుంది - తహశీల్దార్ రాజేశ్వరి



**వెల్దుర్తి, జనవరి21, ప్రభాతవార్త :** భూ సర్వేతో రైతులకు మేలు జరుగుతుందని మండల తహశీల్దార్ రాజేశ్వరి అన్నారు.మండలంలోని కలుగోట్ల గ్రామంలో నిర్వహిస్తున్న వ్యవసాయ భూముల సర్వేను శనివారం తహశీల్దార్ పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన రైతులతో మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలు కోసమే ఈ భూ సర్వే చేపట్టిందన్నారు.ఇందుకు రైతుల సహకారం చాలా అవసరమన్నారు.మీ గ్రామంలో జరుగుతున్న సర్వేకు మీరు మీ విఆర్వో,సర్వేయర్‌కు మీ వివరాలకు సంబంధించిన పాస్‌బుక్,ఆధార్‌కార్డు జిరాక్స్‌లు,పాస్‌ఫోటో,సెల్‌నెంబర్ ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ హేమంత్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది,గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుప్రాధాన్యత అంశంపై వ్యాసరచన పోటీలు



**ఆలూరు, జనవరి 21, ప్రభాతవార్త :** 13వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని స్థానిక డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కు,ప్రాధాన్యత అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహి ంచారు. ఈ పోటీలను ఆలూరు ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి,ఆర్ఐ బసన్నగౌడ్‌లు పరిశీలిం చారు. 18సం॥లు నిండిన ప్రతి యువతీ,యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని,ఓటుకు ఉన్న విలువపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కెంజుండప్ప పాల్గొన్నారు.

## పోలీసు పరీక్షలకు వెళ్ళేవారికి ప్రత్యేక బస్సులు

**నందికొట్కూరు, జనవరి 21, ప్రభాతవార్త:** ఈ నెల 22వ తేదీన నంద్యాలలో జరిగే పోలీసు కానిస్టేబుల్ రాత పరీక్షలకు వెళ్ళే అభ్యర్థుల కోసం ఎపిఎస్ఆర్‌టిసి నందికొట్కూరు నుండి నంద్యాల వరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లుగా నంద్యాల జిల్లా ప్రాంతీయ రవాణా అధికారి శ్రీనువాసులు మరియు నందికొట్కూరు డిపో మేనేజర్ జె.నాగేశ్వరరావు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. నంద్యాల జిల్లాలో 33 పరీక్ష కేంద్రాలల్లో పోలీసు పరీక్షలు జరుగుతుండడం వలన అభ్యర్థుల సౌకర్యార్థం ఆయా కేంద్రాలకు బస్సు సర్వీసులను నడుపుతున్నట్లుగా వారు తెలిపారు.

## రాష్ట్ర ప్రజలు తెదేపా పాలనను కోరుకుంటున్నారు

:- టిడిపి వాణిజ్య సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ



**ఆలూరు, జనవరి 21, ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వం ప్రజాధారణ కోల్పోయిందని రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీ పాలనను కోరుకుంటున్నారని టిడిపి వాణిజ్య సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ అన్నారు. శనివారం పట్టణంలోని మెయిన్ బజార్‌లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కరపత్రాలను ప్రజలకు అందచేశారు. ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని రానున్న 2024ఎన్నికల్లో టిడిపికి అండగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మీపతి, ఉరుకుంద,విష్ణుమూర్తి,కాశీం,కిష్టప్ప,భీమలింగ పాల్గొన్నారు.

## ఐరన్‌బండ,గ్రామ సచివాలయంలో ఆధార్ సేవలు



**గోనెగండ్ల జనవరి 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐరన్‌బండ(ఏ) గ్రామాల్లో శనివారం ఎంపీడీవో ఆదేశాల మేరకు మోగా ఆధార్ సేవలు ప్రారంభించారు.కొత్త అధార్‌కార్డు,ఉపాధిహామీ పథక ంలో వేలిముద్ర అప్డేట్,ఆధార్‌లో మార్పులు,చేర్పులు వంటివి చేశారు.అలాగే పింఛన్‌లో వేలి ముద్ర పడానివారు కూడా ఆధార్ సెంటర్ అప్డేట్ చేయించుకున్నారని తెలిపారు.చిన్నపిల్లల ఆధార్ కార్డు ,వృద్దులు ఆధార్ కార్డుల అప్డేట్ చేయించుకున్నారు. ఆధార్ కార్డు లేని వారు కూడా ఆధార్ కార్డు చేయించుకున్నట్లు వారు తెలిపారు.ఈకార్యక్రమంలో గోనెగండ్ల 2వ సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ కృష్ణ,ఐరన్ బండ (ఏ) డిజిటల్ అసిస్టెంట్ బడేసావలి,మహిళా పోలీస్ షాలిని,సెక్రటరీ గౌస్,గ్రామ వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక



**ఆదోనిలీగల్, జనవరి21, ప్రభాతవార్త ;** ఈనెల 16వ తేదీన కర్నూలు ఔట్‌డోర్ స్టేడియంలో సీనియర్ విభాగంలో పురుషులు మరియు మహిళల కబడ్డీ సెలెక్షన్‌లు నిర్వహించారు. పురుషుల విభాగంలో ఆర్ట్స్ కాలేజీలో డిగ్రీ చదువుతున్న బండారి రాజు, మహిళల విభాగంలో బి.అంజలి, బి.హారతి, బి.వరలక్ష్మి, ఎస్.శృతి, కవిత ఎంపికయ్యారు. కర్నూలు జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ రాజశేఖర్ వారిని అభినందించారు. ఈనెల 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు విశాఖపట్నం జిల్లా అంకుపాలెంలో నిర్వహించే 70 సీనియర్ స్టేట్‌మెంట్‌లో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఎంపికైన వారికి ఈనెల 18వ తేదీ నుంచి 23వ తేదీ వరకు క్యాంపు ప్రారంభం కావడం జరిగిందన్నారు. గ్రౌండ్ పర్మిషన్ ఇచ్చిన ఆర్ట్స్ కాలేజీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆదోని ఫిలిప్స్ కబడ్డీ అసోసియేషన్ మెంబర్స్ ప్రెసిడెంట్ ఎస్.అమర్‌ప్రకాష , ఎస్.జయరామ్, బి.మారెన్న, దుబ్బ, రామంజి, నాగరాజు, యు.రవి, గోవిందరాజులు, గోవిందు క్రీడాకారులను అభినందించారు.

## సమస్యలు తీర్చేలా సచివాలయాలు పని చేయాలి

- సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు

**తుగ్గలి, జనవరి 21, ప్రభాతవార్త :** ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలు తీర్చేలా సచివాలయాలు పని చేయాలని సచివాలయ మండల కన్వీనర్ ఆర్ హనుమంతు అన్నారు. ఈ సంద ర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆశయం సిద్ధించేలా అన్ని రకాల సేవలను సచివాల యాల్లోనే ప్రజలకు అందించాలని అన్నారు. ప్రజలకు అవసరమైన అన్ని రకాల సేవలను ఇంటి వద్దనే అందించేందుకు సచివాలయ వాలంటరీ వ్యవస్థ చాలా కీలకమని పేర్కొన్నారు. సచివాలయ ఉద్యోగులు తమ నిర్లక్ష్యాన్ని వీడి సమయపాలన పాటిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ఉత్తమ సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని అలాగే ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఏవైన సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజల సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని కోరారు.

## తెదేపా నాయకుడిపై వైసిపి మూకల దాడి

– భాదితుడిగోడు వినకుండా భాదితుడినే బాదిన రక్షణ శాఖ అధికారులు

**ఆదోని, జనవరి 21, ప్రభాతవార్త :** పట్టణంలో తెదేపా నాయకుడిపై వైసిపి మూకలు దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే ఈ నెల 18న బుధవారం ప్రాత:కాల సమయంలో పట్టణంలో ఓ వార్డులో నివాసముంటున్న తెదేపా నాయకులు ఇద్దరు అన్నదమ్ములు ఆటోస్టాండ్ దగ్గర మాట్లాడుకుంటుండగా పట్టణంలోని మరో వార్డుకు చెందిన వైసిపి మూకలు సుమారు 20మంది ద్విచక్ర వాహనాలు,ఆటోలలో వచ్చి విచక్షణరహితంగా గొడ్డును బాదినట్టు బాదారు. స్థానికంగా చూసిన వారు దాడిచేస్తున్న వారిని ఎవరు మీరు అని అదుపు చేయడానికి వెళితే అదుపు చేయడానికి వెళితే అందర్ని తోసేసి తీసుకొచ్చిన ద్విచక్ర వాహనాలు,ఆటోల్లో పరారయ్యారని తెలిసింది. గాయాలపాలైన వ్యక్తి ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతుంటే మరుసటి రోజు గురువారం స్టేషన్‌కి రావాలని పోలీసుల నుండి కబురు వచ్చింది. భాదితుడు ఉదయం 9గంటల ప్రాంతంలో స్టేషన్‌కి వెళితే పోలీసులు ఏరా ఒళ్లు బలిసిందా..తోలుస్తాము..అంటూ స్టేషన్‌లో కూడా పోలీసులు చితకబాదారు. సర్ నేనేమి తప్పు చేశానని కాళ్లవేళ్ల పడ్డా కనీసం కనికరం లేకుండ కొట్టి పచ్చిమంచినీరు కూడా అందించకుండ రాత్రి 9గంటల ప్రాంతంలో బయటకు పంపి వారితో రాజీ అవ్వు లేకపోతే జాగ్రత్త అంటూ బెదిరించి మరి పంపారని భాదిత కుటుంబసభ్యులు లబోదిబోమంటున్నారు. సామాన్య ప్రజలకి అండగా ఉండవలసిన పాలకులు,రక్షణ శాఖ అధికారులు ఇలా దాడులను ప్రోత్సహిస్తుంటే ఇంకెక్కడ ఉంది ప్రజాస్వామ్యం అంటూ కుటుంబ సభ్యులు వేదన చెందుతున్నారు. దాడికి గల కారణాలు రాజకీయ కోణంలోనే జరిగాయని ఈ సంఘటన వింటే ఇట్టే అర్థమవుతుంది. గతంలో కూడా కమ్యునిస్టు పార్టీ కార్యకర్త రోడ్లు బాలేవని అడిగినందుకు ఆటో రవిని, నియోజకవర్గ సమస్యలపై ప్రశ్నించినందుకు జనసేన మహేష్ యాదవ్‌పై ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షంలో ఉన్న ఇతనిపై దాడుల పరంపర కొనసాగుతున్నా అధికార పార్టీ నాయకులు చోద్యం చూస్తున్నారు తప్ప అలాంటి మూకలను అరికట్టలేకపోతున్నారా..?లేక వారే ఉసిగొల్పుతున్నారా..?అన్నది చిదంబర రహస్యంగా మిగిలింది. ఏదిఏమైనా ఇలాంటి దాడుల పరంపర రోజురోజుకు పెరుగుతుంది తప్ప కట్టడి కావడంలేదు. ఈ సంఘటన విషయంలో భాదితుడి సాదకభాదలు చూసి రక్షణ శాఖ అధికారలు,నాయకులు దాడిచేసిన వారిపై ఏ చర్యలు తీసుకుంటారో పాఠకులు,నియోజకవర్గ ప్రజలు వేచి చూడాల్సిందే మరి..!

## కత్తి నరసింహారెడ్డి,పోతుల నాగరాజులను శాసనమండలికి పంపుదాం

:- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య

**పత్తికొండ, జనవరి 21, ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులను ఎమ్మెల్సీలుగా గెలిపించుకుని శాసనమండలికి పంపుదామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య,జిల్లా కార్యదర్శి గిడ్డయ్యలు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో పట్టభద్రులు,ఉపాధ్యాయ సంఘాల(ఎస్‌టియు,యుటిఎఫ్),సిపిఐ,సిపిఎం,ప్రజాసంఘాల సమావేశం ఎస్‌టియు జిల్లా కన్వీనర్ సుంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజాసమస్యలు,ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలు,నిరుద్యోగ సమస్యలపై ఉద్యమాలు చేసి ప్రశ్నించే గొంతుకలను శాసనమండలికి పంపేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. ఈ సమావేశంలో సిపిఐ,సిపిఎం మండల కార్యదర్శులు రాజాసాహెబ్,రంగారెడ్డి,ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ కొత్తపల్లి సత్యనారాయణ,కుంపటి నారాయణ,యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి భాస్కర్,ప్రసాద్ బాబు,తుగ్గలి,దేవ నకొండ,మద్దికెర సిపిఐ మండల కార్యదర్శులు సుల్తాన్,నాగరాజు,వామపక్ష,ప్రజాసంఘాల నాయకులు బలరాముడు,నర్సోజి తదితరులున్నారు.



## సారో పీహెచ్‌సీ సేవలైనా అందించండి

## కథనానికి జిల్లా వైద్యాధికారి స్పందన

- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు - ఉదయం 9 గంటల నుండి సాయంకాలం 4గంటల వరకు వైద్యశాలలోనే ఉండాల్సిందే -డీసీహెచ్ఎస్ జఫ్రుల్లా



**బేతంచెర్ల, జనవరి21, ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్యులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని నంద్యాల డిస్ట్రిక్ హాస్పటల్స్ సర్వీసెస్ కోఆర్డినేటర్ డాక్టర్ జఫ్రుల్లా హెచ్చరించారు.ఈనెల 19వ తేదిన ప్రభాతవార్త ప్రచురించిన సారో పీహెచ్‌సీ సేవలైనా అందించండి ప్రైవేట్ క్లినిక్‌లను పక్కనపెట్టి పేదలను పట్టించుకోరు అన్న కథనం పై స్పందించిన డాక్టర్ జఫ్రుల్లా శనివారం శేషారెడ్డి ప్రభుత్వ కమ్యూనిటీ సెంటర్‌ను తనిఖీ చేశారు.ఇందులో భాగంగా డాక్టర్లతో సమావేశమైనా ఆయన సేవలను అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఉదయం 9గంటల నుండి సాయంకాలం 4గంటల వరకు వైద్యశాలలోనే ఉండి సేవలు అందించాలని ఆదేశించారు.అనంతరం రోజుకొకరు చొప్పున కాల్ డ్యూటీలో ఉండి సిబ్బంది నుండి ఫోన్ వచ్చిన వెంటనే వచ్చి బాధితులకు వైద్యం అందించాలని సూచించారు.అలాగే సంబంధిత బాధితుడికి అవసరమైన నిపుణులకు సమాచారమిచ్చి వైద్యాన్ని అందించాలని కోరారు.కాల్ డ్యూటీలో ఉండే డాక్టర్ పేరును ఆసుపత్రి బోర్డు నందు ప్రతి రోజు ప్రదర్శించాలని మెడికల్ అధికారిణి వి.సాగరికాకు సూచించారు.వైద్యులు స క్రమంగా విధులు నిర్వహిస్తేనే మిగిలిన సిబ్బంది విధులు నిర్వహిస్తారన్న విషయాన్ని గుర్తించాలన్నారు.ఏప్రిల్ నెల నుండి సీహెచ్‌సీ సేవలు సంపూర్ణంగా అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు.రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సహకారంతో ఇప్పటికే స్త్రీ వ్యాధి నిపుణురాలు,దంతవైద్యులు,చిన్న పిల్లల వైద్యులు,మత్తు వైద్యులతోపాటు జనరల్ వైద్యుల సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు.ఎన్నడు లేని విధంగా వారం రోజుల్లో స్త్రీ వ్యాధి నిపుణురాలు సాగరికా పది సాధారణ కాన్పులు చేసిందని ఆమెను అభినందించారు.విధుల పట్ల ఎలాంటి అలసత్వం వహించినా సహించేదిలేదని ఆయన హెచ్చరించారు.ఆయనతోపాటు వైద్యులు చరణ్ రాజు,దంత వైద్యులు వెంకటేశ్వర్లు,చిన్న పిల్లల వైద్యులు రవి,మత్తు వైద్యులు వెంకటేశ్వర్లు,స్టాఫ్ నర్సులు తదితరులు ఉన్నారు.

## ఈరన్నస్వామి ఆలయంలో అమావాస్య పూజలు

**కౌతాళం, జనవరి21, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి వారి ఆలయంలో శనివారం అమావాస్య కావడంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే స్వామివారికి జలాభిషేకం, కుంకుమార్చన, మహామంగళహారతి, పంచామృతాభిషేకం తదితర విశేష పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో క్యూలైన్లు కిక్కిరిశాయి. భక్తులు పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## పలిస్తున్న అదికారులు శ్రమ గృహాల నిర్మాణలువేగ వంతము



**కోవెలకుంట్ల, జనవరి 21, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం నిర్మిస్తున్న గృహాలతు నత్తనడకన సాగుతుండముతో మండల రెవెన్యు అదికారి,పుష్పకుమారి మండల అబివృద్ధిఅదికారి మహమ్మద్‌దౌలా గత వారము రోజులు లబ్ధిదారులను చైతన్య పరుస్తుండటముతో గృహనిర్మాణాలు వేగము పెంచారు. కోవెలకుంట్ల పట్టణంలో పేదల కోసం యస్‌అర్‌బిసి కాలనీలో పట్టాలను నిరుపే దలకు పంపినీ చేసిన పట్టాల్లో ఇల్ల నిర్మాణాలు చాలా వేగము పెంచారు. నిర్మాణాలు వేగ వ ంతము చేయించి ఉగాదికి పూర్తి చేయించాలని జిల్లా కలెక్టరు జిలానీ అదేశాల మేరకు గత వారము రోజుల నుండి యంపిడిఓ, తహశీలుదారులు నిత్యము శ్రమిస్తు లబ్ధిదారుల వెంటబడి వారిని చైతన్య పరచ డము జరుగుతుంది.ఉదయం సాయంత్రము, రాత్రి అనే తేడా లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు అదికారులు వారిని వెంబడించారు దీనితో పట్టణంలోని యస్‌అర్‌బిసి కాలనీలో నిర్మాణాలు శరవేగ ముగా ఊపు అందుకున్నాయి.అందులో బాగంగా శనివారము కాలనీలో ఇద్దరు అదికారులు తనికీ చేశారు. అక్కడ నిర్మాణములో రూపులేవల్ ఉన్న పలు ఇళ్లలను చెక్ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు.

## హైకోర్టు తీర్పును నిర్లక్ష్యం చేయడం తగదు



**ఆదోనిటౌన్, జనవరి21, ప్రభాతవార్త ;** పట్టణంలోని తహసీల్దార్ హైకోర్టు తీర్పును నిర్లక్ష్యం వహిస్తున్నారని విరాట్ హిందుస్థాన్ రాష్ట్ర అధ్యక్షుడు వీరాంజనేయులు అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని హిందూ దేవాలయాలకు, ధార్మిక సంస్థలకు, ఆస్తుల పరిరక్షణలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. 2017లో హైకోర్టు పెద్దతుంబలంలోని రామాలయం విషయంలో ఆక్రమణలు తొలగించాలని ఆదేశించినా ఇప్పటివరకు ఆ ఊసేలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పట్టణంలోని చంద్రమౌళేశ్వరస్వామి, శివాలయం ప్రాంగణంలో అక్రమాలు జరిగినా దానిపై చర్యలు తీసుకోవడంలేదని, కొన్ని ఆలయాలకు భూముల రికార్డులు తారుమారు అయ్యాయని కోర్టు ఆదేశించినా చర్యలు తీసుకోవడం లేదన్నారు. అనేక విషయాల్లో సంవత్సరాలు గడిచినా ఏ సమస్యను తహసీల్దార్ పరిష్కరించడంలేదని, ఇలాగే వ్యవహరిస్తే సీసీఎల్ఏ అధికారికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

## విపత్తుల్లో ఆపద మిత్రలు ముందుండాలి




**కర్నూలు జిల్లా పరిషత్, జనవరి 21, ప్రభాతవార్త :** విపత్తు సమయాల్లో ఆపద మిత్రలు ముందుండి ప్రజలను ఆదుకోవాలని, ప్రజలకు విపత్తులపై అవగాహన కల్పించాలని కర్నూలు జిల్లా పరిషత్ డిప్యూటీ సిఈఓ ఇ.వెంకట సుబ్బారెడ్డి సూచించారు. విపత్తు, ఆపద సమయంలో వాటిని ఎదుర్కొనుటకు కమ్యూనిటి వాలంటీర్లు, ఆశా కార్యకర్తలను సంసిద్ధత చేసేందుకు ఎపిఎస్ఐఆర్‌డిపిఆర్, ఎపిఎస్‌డి ఎంఏ వారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో ఎన్నిక చేయబడిన 66 మంది మిత్రల కు 3వ బ్యాచికి ఈ నెల 19 నుంచి 30వ తేదీ వరకు 12 రోజుల పాటు జిల్లా పరిషత్‌లోని డిపిఆర్‌సిలో నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణలో ఇ.వి. సుబ్బా రెడ్డి మాట్లాడుతూ వరదలు, తుఫాన్లు, అగ్ని ప్రమాదాలు, భవనాలు కూలినప్పుడు తదితర సందర్భాల్లో ప్రమాదాల తీవ్రతను తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగేలా ఈ శిక్షణా తరగతులు ఉపయోగపడతాయన్నారు. ఇక్కడ నేర్చుకున్న దానిని మీ ప్రాంతంలో ఉన్న ప్రజలకు అవగాహన కలి ్పంచాలన్నారు. కార్యక్రమంలో ట్రైనింగ్ మేనేజర్ గిడ్డేష్, ఫైర్ డిపార్టుమెంట్ రిసోర్స్‌పర్సన్లు రాజవర్ధన్, డి.పిఆర్.సి సహాయకులు పాల్గొన్నారు.

## పదవతరగతి పరీక్ష ఫీజు రుసుం గడువు పెంపు



**నంద్యాల విద్య, జనవరి 21, ప్రభాతవార్త:** ఈఏడాది మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షల పరీక్ష ఫీజు రుసుం తేదిని పెంచినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ తెలిపారు. వివరాల మేరకు పదవతరగతి పరీక్షలకు గుర్తింపు పొందిన ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న రెగ్యులర్ విద్యార్థులు, ప్రైవేట్‌గా హాజరగు విద్యార్థులు తాత్కాల్ ప్రాతిపదికన పరీక్ష ఫీజు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల విభాగనం కన్వీనర్ దేవేందర్‌రెడ్డి ఇచ్చిన ఉత్తర్వుల మేరకు తేదిల గడువు పొడిగించడమైంది. రూ.500ల అపరాధ రుసుం తో ఈనెల 23 నుంచి 26వ తేది వరకు, రూ.1000ల అపరాధ రుసుంతో 27 నుండి 31వ తేది వరకు ప్రధానోపాధ్యాయులు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది అన్‌లైన్‌లో నామినల్‌రోల్స్ సమర్పించాలి. అప్లికేషన్‌లు అన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలి. ఏప్రిల్ 23 ఎస్ఎస్‌సి పరీక్షలకు నమోదుచేసుకునన అభ్యర్థులు మాత్రమే అడ్వాన్స్‌డు సప్లమెంటరీ 2023కు హాజరుకావడానికి అర్హులు. ఈఅవకాశాన్ని అభ్యర్థులు ఉపయోగించుకోవాలని ఎంఇఒ కోరారు.

**అన్‌లైన్‌లో ఇఇ మెరిట్ టెస్టు:** ఎడ్యూకేషన్ ఎఫ్‌పివి సంస్థ అధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కొరకు అన్‌లైన్‌లో ఇఇ మెరిట్ టెస్టు 2023 ప్రిలిమినరీ పరీక్ష 24వ తేది మంగళవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ తెలిపారు. ఇఇ మెరిట్ టెస్టుకు రిజిస్టర్ చేసుకున్న 7, 10 తరగతి విద్యార్థులు అన్‌లైన్‌లో ఈ పరీక్ష రాయాల్సి ఉంటుంది.7వ తరగతి విద్యార్థులకు ఉదయం 9.30 నుంచి 10.30 గంటలకు, 10వ తరగతి విద్యార్థులకు ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. ప్రిలిమ్స్ పరీక్ష నందు 50 శాతం పైబడి మార్కులు సాధించిన విద్యార్థులకు ఈనెల 31న జరిగే మెయిన్ పరీక్షకు అర్హులు అవుతారని ఆమె తెలిపారు. మెయిన్స్‌లో ప్రతిభచూపిన అధారంగా విద్యార్థులకు రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయిలో రూ.9 లక్షలు నగదు బహుమతిని అందజేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ఈమెరిట్ టెస్టు రిజిస్టర్ కాబడిన విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. మరింత సమాచారం కొరకు ఫోన్‌నం. 9573139996ను సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.

## 23 వ తేదీన స్పందన

**కర్నూలు జనవరి, 21, ప్రభాతవార్త :** ఈ నెల 23 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియంలో స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా యథాతథంగా స్పందన కార్యక్రమం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకువిజ్ఞప్తి చేశారు .

## సరికొత్త కథాంశంతో "శుభస్యశీఘ్రం"



**కర్నూలు న్యూసిటి, జనవరి 21, ప్రభాతవార్త:** సరికొత్త కంటెంట్తోభిన్నమైన సీరియల్స్‌లో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న ఛానల్ జీ తెలుగు అదే ఉత్సాహంతో ఈ నూతన సంవత్సరంలో శుభస్యశీఘ్రం అనే కొత్త సీరియల్తో మీ ముందుకు రాబోతుంది. మహేష్‌బాబు, కృష్ణప్రియ ప్రధాన పాత్రల్లో నటించిన శుభస్యశీఘ్రం ఈనెల 23 నుంచి ప్రతిరోజు రాత్రి 7 గంటలకు ప్రసారం కానుంది. ఒక మధ్యతరగతి తల్లికి అండగా ఉండే కూతురు తన కుటుంబాన్ని అపద నుంచి ఎలా కాపాడుకుంటుందనే ఆసక్తికర కథాంశంతో తెరకెక్కిన సీరియల్ శుభశీఘ్రం కలవారి అబ్బాయి రాధాగోవింద్ మహేష్ కుటుంబ బాధ్యతలను తలకెత్తుకునే ధైర్యం గల అడపిల్ల కృష్ణగా కృష్ణప్రియ జీ కుటుంబంలోకి అడుగు పెడుతున్నారు. బుల్లితెరపై ఎన్నోసంవత్సరాలుగా ప్రేక్షకులను మెప్పిస్తున్న సాంద్ర జయచంద్రన్, భావన, ఉమాదేవి ఈసీరియల్లో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

## అందరికి సంక్షేమ పథకాలు అందించడమే వైకాపా ధ్యేయం

### - కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



మహిళలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

**గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త :** వైకాపా ప్రభుత్వ పాలనలో రాజకీయాలకతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే వైకాపా ప్రభుత్వ ధ్యేయమని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. శనివారం ఆయన గూడూరు పట్టణంలోని 5వ వార్డులో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వార్డు కౌన్సిలర్ ఉరుకుందమ్మ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రభుత్వ పథకాల బుక్‌లెట్‌ను లిబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వాలెంటీర్ల వ్యవస్థ అములుతోనే అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం సంక్షేమ పథకాలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రజలకు వైకాపా పాలన కొనసాగాలంటే ప్రజలంతా మద్దతునిచ్చి మరోసారి ముఖ్యమంత్రి చేయాలని ఆయన ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు నగర పంచాయతీ వైస్‌చైర్మన్లు అస్లాం,లక్ష్మన్న,కౌన్సిలర్లు ఖలీల్ భాస,నందకిశోర్,టీచర్‌కిశోర్,మద్దిలేటి,కెడిసిసి డైరక్టర్లు పత్తిరంగడు, సత్యాలు,వైకాపా నాయకులు పాములశివ, దండుశ్రీను,రాజు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు వృత్తి పన్ను మినహాయించాలి

### - ఏపిడబ్ల్యూజేఎఫ్ ఆద్వర్యంలో జాయింట్ కలెక్టర్‌కు వినతి

**కర్నూలు రూరల్,జనవరి 21,ప్రభాతవార్త :** జర్నలిస్టులకు వృత్తి పన్ను మినహాయించాలని కోరుతూ ఏపిడబ్ల్యూజేఎఫ్ ఆద్వర్యంలో శనివారం జాయింట్ కలెక్టర్ రామసుందర్‌రెడ్డికి వినతిపత్రం ఏపిడబ్ల్యూజేఎఫ్ నాయకులు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి టి మద్దిలేటి,జిల్లా ప్రధాన కార్యదర్శి బి గోరంట్లప్పలు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులపై ప్రభుత్వ వాణిజ్య పన్నుల విభాగం వృత్తి పన్ను విధిస్తూ నోటీసులు జారీ చేయడాన్ని ఏపి వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. గతంలో రాజంపేటలో కూడా జర్నలిస్టులకు వృత్తి పన్ను నోటీసులు జారీ చేశారని అప్పుడు రాష్ట్రంలో పెద్దఎత్తున ఏపిడబ్ల్యూజేఎఫ్ నాయకులు జర్నలిస్టులకు ఇచ్చిన వృత్తి పన్ను నోటీసులను రద్దు చేయాలని ఆందోళనలు చేయడంతో అప్పుడు ఆ నిర్ణయం విరమించుకున్నారన్నారు. మళ్లీ ఇప్పుడు అమలాపురంలో జర్నలిస్టులకు వృత్తిపన్నుల నోటీసులు జారీ చేశారని తెలిపారు. జర్నలిస్టులపై వృత్తిపన్ను భారం లేకుండా మినహాయించాలని వారు జాయింట్ కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి చిన్న రామాంజనేయులు, ఉపాధ్యక్షులు బసప్ప,నగర అధ్యక్ష,కార్యదర్శులు శివకుమార్,నాగేంద్ర,నగర ఉపాధ్యక్షులు విద్యాసాగర్,రమేష్,సహాయ కార్యదర్శి సునీల్‌కుమార్,జిల్లా నాయకులు చంద్రమోహన్,శ్రీనాథ్‌రెడ్డి,నాగేంద్రుడు,మధు,సునీల్,షకీల్ తదితరులు పాల్గొన్నారు.



జెసికి వినతిపత్రం అందచేస్తున్న ఏపిడబ్ల్యూజేఎఫ్ నాయకులు

## ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జా!

### స్థలాల ఆక్రమణపై ఫిర్యాదుల వెల్లువ



**జూపాడుబంగ్లా, జనవరి 21 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో ప్రభుత్వ స్థలాలను దర్జాగా కబ్జా చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు కూత వేటు దూరంలో వున్న మెగా గోకులం స్థలం, అంగన్‌వాడీ కేంద్రం-4లకు కేటాయించిన స్థలాలను కూడా కబ్జాదారులు వదలడం లేదు. ఇదంతా అక్రమం అని వైకాపాలోని మరో వర్గానికి చెందిన నాయకులు, టిడిపి, సిపిఐ, బిఎస్‌పి నాయకులు శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం స్థలాల కబ్జాపై విచారణ చేయాలని ఎంపిడిఓకు వినతి పత్రం అందజేశారు. ఎక్కడ ఖాళీ స్థలం ఉన్నా కబ్జాలు చేస్తూ వెంటనే నిర్మాణాలు చేపడుతున్నారని వారు ఆరోపించారు. మెగా గోకులంకు సర్వే నెంబర్ 711లో 25 సెంట్ల స్థలాన్ని కేటాయించారు.2018 సవంత్సర ంలో మెగా గోకులం నిర్మాణం కోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కింద రూ 21,65,500లు నిధులు మంజూర చేయడం జరిగింది. ఈ నిధుల్లో మెటీరియల్ కోసం రూ 19,29,135 లు, కూలీల కోసం రూ.2,36,375లు నిధులు కేటాయించారు. ప్రభుత్వం మారడంతో మెగా గోకులాల నిర్మాణాలకు నిధులు నిలుపుదల చేయడంతో పాటు గోకులాలకు స్థంబందించిన వెబ్‌సైట్‌ను పూర్తిగా తొలగించారు. ఇదే అదునుగా భావించిన గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మెగా గోకులం స్థలంపై కన్నేసి 2020 సంవత్సరంలో అప్పటి ఇన్‌చార్జ తహాశీల్దార్‌తో 8 మంది బినామీల పేర్లపై ఒక్కోరికి 3 సెంట్ల ప్రకారం పట్టాలు ఇప్పించుకున్నారు. గోకులం నిర్మాణం కోసం మండల పరిషత్, గ్రామ పంచాయితీల తీర్మాణాలు చేయడం జరిగింది..ఈ పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ సూమారు 6 శాతం పనులు పూర్తి చేయడంతో రూ.1,63,233లు బిల్లు చెల్లించారు. అయితే అప్పటి ఇన్‌చార్జ తహాశీల్దార్ గోకులం స్థలానికి ఇంటి పట్టాలు మంజూరు చేయడం కలకలం రేగుతుంది. ఇదిలా వుండగా జూపాడు బంగ్లాలోని జంగాల పేటలో అంగన్‌వాడీ కేంద్రం-4కు 2020 సంవత్సరంలో సర్వే నె ంబర్ 708-ఎ లో 3 సెంట్ల స్థలం మంజూరు చేశారు. ఈ స్థలానికి ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో పంచాయితీ తీర్మాణం కూడా చేయడం జరిగింది. అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణానికి నాడు నేడు పథకం నిధులు మంజూరు కావడంతో పనులు చేసేందుకు ఇనుప కడ్డీలు, ఇసుక, కంకర మంజూరు తోపాటు పునాదుల బిల్లు కూడా చెల్లించడం జరిగింది. అయితే గ్రామానికి చెందిన ఓ ముస్లీమ్ వ్యక్తి కేంద్రం నిర్మాణం కోసం తీసిన పాదులను పూడ్చి వేసి అక్రమించుకున్నారని అంగన్‌వాడీ వర్కర్ సునీత వైకాపా నాయకులు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిడిఓ, తహాశీల్దార్లకు ఫిర్యాదు చేశారు.మెగా గోకులం, అంగన్‌వాడీ స్థలాలను అక్రమించుకున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని వైకాపా నాయకులు రమేష్ రెడ్డి, సిపిఐ నాయకులు రమేష్, బిఎస్‌పి నాయకులు స్వాములు, టిడిపి నాయకులు వెంకటేశ్వరావు, సుధాకర్‌లు డిమాండ్ చేశారు. అక్రమణకు గురైన స్థలాలను అధికారులు స్వాధీనం చేసుకుని, కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్బంగా తహాశీల్దార్ పుల్లయ్య యాదవ్ మాట్లాడుతూ స్థలాల అక్రమణ తమ ద ృష్టికి వచ్చిందని విచారణ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మంజులావాణి మాట్లాడుతూ గ్రామ పంచాయితీ సంబంధించిన స్థలాలను కబ్జా చేస్తే విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామన్నారు. గోకులం స్థలం ఆక్రమణపై వచ్చిన ఫిర్యాదుల మేరకు స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. రికార్డులు పూర్తిస్థాయిలో పరిశీలించి సమగ్ర విచారణ చేయడం జరుగుతుందన్నారు..

## పండిత గానాల రామమూర్తి పోరాటాలు అందరికి ఆదర్శం : మేయర్ బి వై రామయ్య



**కర్నూలు మున్సిపల్, జనవరి 21, ప్రభాతవార్త:** బ్రహ్మశ్రీ రావుసాహేబ్ పండిత గానాల రామమూర్తి పోరాటాలు అందరికి ఆదర్శప్రాయమని వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ బి వై రామయ్య పేర్కొన్నారు. శనివారం గానాల రామమూర్తి 131వ జయంతి సందర్భంగా స్థానిక బిసి భవన్ ఎదుట ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా మేయర్ బి వై రామయ్య మాట్లాడుతూ చెన్నై ఉమ్మడి రాజధానిగా ఉన్నప్పుడు ఎమ్మెల్సీగా ఉండి, బిసిల అభ్యున్నతి కోసం గానాల రామమూర్తి చేసిన పోరాటాలు బడుగు, బలహీనవర్గాలకు స్ఫూర్తినిచ్చాయన్నారు. 1892 జనవరి 21న రాజమహేంద్రవరంలో జన్మించిన రామమూర్తి సంస్కృతాంధ్రలలో పండితుడని, ఆంగ్లోపన్యాసాలతో బ్రిటిష్ పాలకులను మెప్పించి, విశ్వకర్మలను బిసి వర్గంలో చేర్పించారన్నారు. విశ్వబ్రహ్మణులను గౌరవ సూచకంగా పేరుకు ముందు బ్రహ్మశ్రీ పేరు చివర ఆచార్య, ఆచారు ్యలు అనే పదాలను చట్టబద్దం చేసిన ఘనత రామమూర్తిదే అన్నారు. ఈయన ప్రతిభకు లభించిన బిరుదులు తర తరాలకంతటికి ప్రసంస్మరణీయుడని కొనియాడారు. ఆయన సేవలకు గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రహ్మణ కులానికి కార్పొరేషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, అలాగే కర్నూలు నగరంలో ఆయన కాంస్య విగ్రహ ఏర్పాటుకు పార్టీ కూడ సహకరించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవపూ ధనుంజయ్య ఆచారి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుభాష్‌చంద్రబోష్, నాయకులు సిహెచ్ మద్దయ్య, సిత్రా సత్యనారాయణమ్మ, నక్కలమిట్ట శ్రీనివాసులు, బత్తుల లక్ష్మీకాంతయ్య, కమ్మరి పార్వతమ్మ, శ్రీనివాసాచారి, మదనమోహనాచారి, బ్రహ్మయ్యఆచారి, సుమంత్ ఆచారి, శంకరయ్య ఆచారి, తులసయ్యఆచారి, అయ్యన్నయాదవ్,హేమంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల నిబంధనలను పాటించండి

### - క్షేమంగా గమ్యాన్ని చేరుకోండి

### - డోన్ ఎంవీఐ క్రాంతి కుమార్




**బేతంచెర్ల, జనవరి21, ప్రభాతవార్త:** వాహనదారులు రోడ్డు నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడిపి క్షేమంగా గమ్యాన్ని చేరుకోవాలని డోన్ ఎంవీఐ క్రాంతి కుమార్, బేతంచెర్ల సీఐ ప్రీతమ్‌రెడ్డిలు హితవు పలికారు.శనివారం స్థానిక రోటరీ కమ్యూనిటీ హాల్ నందు 34వ జాతీయ రహదారుల భద్రత వారోత్సవాలలో భాగంగా వివిధ వాహనాల డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలను నడిపే ప్రతి వ్యక్తి లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు.వాహనాలను ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయించుకోవాలన్నారు.కంపెనీలు సూచించిన మేరకు నిబంధనల ప్రకారం లోడ్ వేసుకుని తగినంత వేగంలో వెళ్లాలన్నారు.వాహనాలను నడిపేటప్పుడు ప్రమాదాలు చోటు చేసుకుంటే మీ కుటుంబాలతోపాటు ప్రమాదాల్లో ప్రాణాలు పోయిన వారి కుటుంబాలు రోడ్డున పడేందుకు కారకులమవుతామన్న విషయాన్ని ప్రతి డ్రైవర్ గుర్తుంచుకోవాలన్నారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్,మూడు చక్రాలు ఆపై వాహనాల డ్రైవర్లు సీటు బెల్ట్‌ను తప్పనిసరిగా ధరించాలని సూచించారు.ఇలా లేనియెడల జరిమానాతోపాటు మోటర్ వెహికల్ యాక్ట్ ప్రకారం జైలు శిక్షలు ఉంటాయన్నారు.వాహన డ్రైవర్లు లైసెన్స్,బీమా,ఆర్‌సీ తదితర ధృవపత్రాలను తప్పనిసరిగా వాహనాల వెంట ఉంచుకోవాలని సూచించారు.అనంతరం రోడ్డు సిగ్నల్స్‌ను చూపే దృశ్యాలను ప్రొజెక్టర్ ద్వారా సైన్ బోర్డు పై చూపిస్తూ అవగాహన కల్పించారు.వీటి పై అవగాహన కలిగి వాహనాలను సక్రమంగా నడిపితే అలాంటి వారికి ఎలాంటి విద్యార్హతలు లేకున్నా లైసెన్స్‌లు ఇవ్వడం జరుగుతుందని 18సంవత్సరాలు దాటిన ప్రతిఒక్కరు లైసెన్స్‌లు తీసుకోవాలని ఎంవీఐ సూచించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు జశ్వంత్‌రెడ్డి,సునీల్ కుమార్‌రెడ్డి,అసిస్టెంట్ గవర్నర్ మద్దిలేటిస్వామి,వాహనాల యజమానులు,డ్రైవర్లు పాల్గొన్నారు.

## పందులను గ్రామానికి దూరంగా ఉంచండి



**కోవెలకుంట్ల,జనవరి 21,ప్రభాతవార్త :** వివిద రకాల వ్యాదులకు కారణమౌతున్న పందులను గ్రామానికి వెలుపలకు పంపాలని పెంపకముదారులను గ్రామ ఉపసర్పంచు జిసిఅర్ సూర్యనారాయణరెడ్డి కోరారు.శనివారము గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచు మెట్ల సరళ అద్యక్షతన సమావేశము నిర్వహించారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ గ్రామంలో పందులు అలాగే అవులు ఎక్కడ పడితే అక్కడ ఉండటము జనవాసానికి చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని చెప్పారు. అవుల యజమానులు వాటిని విచ్చలవిడిగా వదలి వేయడము రోడ్డు వెంట పడుకోవడముతో ట్రాపిక్‌కు పూర్తి అంతరాయము కులుగుతుందని చెప్పారు. అవులు పెంచే వారు వాటిని వారి ఇల్ల వద్దనే ఉంచుకో వాలని ఒక వేళ వాటిని బజారులో వదలి వేస్తే పంచాయితీ తీసుకునే చర్యలకు బా ద్యులు అవుతారని చెప్పారు. ముఖ్యంగా పందుల వల్ల మనుషులకు ప్రాణాత్యకవంతమైన వ్యాదులు ప్రభలుతున్నాయని చెప్పారు. వాటిని వెంటనే మీ అదీనములోకి తీసుకోక పోతే నిర్ణీత కాలంలో కాల్చి వేయడము జరుగుతుందని చెప్పారు.ఈకార్యక్రమంలో ఎపి యన్‌జిఎఓ సంఘ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గువ్వల రామకృష్ణారెడ్డి,కుందూ పోరాట సమితి నాయకులు కామణివేణుగోపాలరెడ్డి తెలుగు దేశం నాయకులు గడ్డం రామకృష్ణారెడ్డి తహశీలుదారు పుష్పకుమారి, ఈఓ బాలాంజనేయులువార్డుమెంబర్లు స్వచ్ఛందసంస్థనాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

### - రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జడ్పీటీసీ సభ్యుడు బరుసు రఘునాథ్‌రెడ్డి



**కోడుమూరు, జనవరి 21, ప్రభాతవార్త :** స్థానిక శ్రీరాముల దేవాలయంలో సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ జయంతి వేడుకలను పురస్కరించుకొని కోడుమూరులోని కెపిఎన్ఆర్ డిగ్రీ కళశాల సహకారంతో, స్థానిక వైకాపా పార్టీ నేతృత్వంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరాన్ని కోడుమూరు జడ్పీటీసీ సభ్యుడు బరుసు రఘునాథ్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాట పటిమలను ఎన్నటికీ మరువలేమన్నారు. ఆ తరువాత జరిగిన రక్తదాన శిబిరంలో స్వచ్ఛంధంగా ముందుకు వచ్చిన యువకులు విరివిగా రక్తదానం చేశారు. ఇక్కడి నుంచి సేకరించిన రక్తాన్ని కర్నూలుకు చెందిన అక్షయ బ్లడ్ నిధి,కర్నూలు బ్లడ్ బ్యాంకులకు ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెపిఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ సి.యుగంధర్, అధ్యాపకులు గంగాధర్,నారాయణ స్వామి,ఈరన్న, తిమ్మప్ప, స్థానిక వైకాపా నాయకులు మండల ఉపాధ్యక్షులు విజయకుమార్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు క్రిష్ణారెడ్డి, జీతూరి ప్రవీణ్‌కుమార్,వర్కూరు మాజీ సర్పంచు ఈశ్వరరెడ్డి,రవికుమార్‌రెడ్డి,తేనేశ్వరరెడ్డి,రమేష్‌నాయుడు, మాసుం, జగదీష్,రవిశంకర్,శ్రీనుగిడ్డయ్య,మద్దిలేటి,ఈరన్న,వెంకటేష్,గోపి,శ్యామ్,సురేష్,నేతాజీ ట్రస్టుబోర్డు సభ్యులు దామోదర్‌రెడ్డి,దినేష్,నరేంద్రరెడ్డి,కర్నూలు బ్లడ్‌బ్యాంకు సెంటర్ డాక్టర్ శ్రీహరి,టెక్నిషియన్లు రాఘవేంద్రారెడ్డి,రామాంజినేయులు,శేఖర్,అక్షయ బ్లడ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ శ్రీకాంతరెడ్డి,పిఆర్‌వో రామాంజినేయులు,టెక్నిషియన్లు వంశీ,నాగరాజు,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సర్వీసులు పెండింగ్ ఉండకూడదు : కలెక్టర్ పి.కోటేశ్వర రావు

**కర్నూలు జనవరి, 21, ప్రభాతవార్త :** సచివాలయాలకు వచ్చే సర్వీసులు పెండింగ్ ఉండకుండా ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని జిల్లా కలెక్టర్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.శనివారం కర్నూలు నగరంలో బి.క్యాంపు నందు ఉన్న 56వ వార్డు సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయాలు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సచివాలయ సిబ్బందికి సూచించారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3గం. నుంచి సా.5గం వరకు వచ్చే అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. సచివాల యంలో ఎంత మంది వాలంటీర్లు ఉన్నారు ? వారు తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు వేసేలా చూడాలన్నారు. అనంతరం బి.క్యాంపులోని టిజి లక్ష్మి వెంకటేష్ కళ్యాణ మండపం నందు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి గాను విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక రోజు వర్క్ షాప్ లో సాయంత్రం తిరిగి పాల్గొని వర్క్ షాప్ రూపొందించుకున్న కార్యాచరణలో భాగంగా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచేలా చర్యలు తీసుకోవడంతో పాటు పరీక్షలకు సమయం తక్కువగా ఉన్నందున వారాల వారీగా, నెలల వారీగా ప్రణాళిక వేసుకొని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు.

## 101 సంవత్సరాల వృద్ధునికి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సన్మానం



**నంద్యాల విద్య, జనవరి 21, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని నూనెపల్లె గ్రామానికి విలటరీ సుబ్బన్న అనే ముద్దుగా పిలిచే వ్యక్తికి ఈనెలతో 100 సంవత ్సరాలు పూర్తిచేసుకొని 101 సంవత ్సరంలో అడుగుపెట్టిన సందర ్బంగా ఆంధ్రప్రదేశ్ కాం గ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, ఇన్‌వార్జి డిమాయప్పన్, టిపిసీపీ మాజీ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శాలువతో సత్కరి ంచారు. కాంగ్రెస్‌కు భవిష్యత్తు ఉందని కేంద్రంలో కాంగ్రెస అధికారంలోకి వసే ్త తిరిగి ప్రతే ్యక హోదాను ఇస్తామని రాహుల్‌గాంధీ ప్రకటించారని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి వీరవిదేయుడగా ఉన్న సుబ్బన్న సేవలు పార్టీకి ఎంతో అవసరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైసీపీ పార్టీపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగిటి లక్ష్మీనరసిం హాయాదవ్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి ఉకొట్టు శ్రీనివాసు లు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం- కేసు నమోదు

**గడివేముల, జనవరి21, ప్రభాతవార్త ;** మండలంలోని గని గ్రామానికి చెందిన సమిమ్ అనే వివాహిత అదృశ్యమైనట్లు గడివేముల పోలీస్‌స్టేషన్‌లో శనివారం మిస్సింగ్ కేసు నమోదయ్యింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గని గ్రామానికి చెందిన గాజుల మహ్మద్‌గౌస్ భార్య సమిమ్ ఈనెల 18వ తేదీన ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగిరాకపోవడంతో ఆమె తండ్రి షేక్ షమీర్‌బాషా ఫిర్యాదు మేరకు శనివారం మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య తెలిపారు.

## శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి రూ.2.72లక్షల ఆదాయం

**బేతంచెర్ల, జనవరి21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివార్లలో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి శనివారం ఒక్కరోజే రూ.2,72,200ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి,ఆలయ చైర్మన్ బి.సీతారామచంద్రుడులు తెలిపారు.స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు సేవ టిక్కెట్లు,లడ్డూ ప్రసాదాలు,కేశఖండన టిక్కెట్లు,వసతి గదుల అద్దెల ద్వారా ఈ మొత్తం చేకూరినట్లు వారు తెలిపారు.స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు కోవిడ్-19 నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఈవో పాండురంగారెడ్డి కోరారు.



## ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేయండి

**చిప్పగిరి, జనవరి 21, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పేదప్రజల సొంతింటి కలలను నెరవేర్చడం కోసం ప్రతి గ్రామంలో జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణ పనులను చేపట్టిందని మండల ప్రత్యేక అధికారి శ్రీరాములు అన్నారు. శనివారం మండల తహాశిల్దార్ లక్ష్మీనారాయణ మరియు ఇంచార్జ్ ఎంపిడిఓ సుధాకర్‌రాజు ఆద్వర్యంలో ప్రత్యేక అధికారి శ్రీరాములు రామదుర్గం,నగరడోన గ్రామాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా రామదుర్గం గ్రామంలో జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడి వారికి ఉన్న సమస్యలను గురించి తెలుసుకున్నారు. అదేవిధంగా నగరడోన గ్రామంలోని పాఠశాలలో మద్యాహ్న భోజనం పథకాన్ని స్వయంగా తను భోజనం చేసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో కన్న రామదుర్గం గ్రామంలోనే ఇంటి నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. మండలంలో లబ్దిదారులు ఇంటి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేవిధంగా గ్రామ వాలంటరీలు తగు చర్యలు చేపట్టాలన్నారు. లబ్దిదారులకు ఏవైన సమస్యలుంటే తమకు నేరుగా తెలియజేయాలని కోరారు. బడి పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పథకం ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు. మద్యాహ్న భోజన ఏజెన్సీలు ప్రభుత్వం తెలిపిన మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. హౌసింగ్ నిర్మాణాలలో బిల్లులు రాలేవని కొంతమంది లబ్దిదారులు తమ దృష్టికి తీసుకురాగా టెక్నికల్ ప్రాబ్లం వల్ల బిల్లులు ఆలస్యం అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బాలన్న, సిసింద్రీ,విఆర్ఓ కిష్టప్ప,హౌసింగ్ ఇంచార్జ్ ఏఈ భవ్య,వర్క్ ఇన్‌స్పెక్టర్ అంజలి,సచివాలయ సిబ్బంది,వాలంటరీలు పాల్గొన్నారు.

## నేడే ఎపి పోలీసు కానిస్టేబుల్ రాత పరీక్షలు

### రాత పరీక్షలు పకడ్బందిగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు

### మాల్ ప్రాక్టిస్ లేకుండా చూడాలి : జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్

**కర్నూలు,క్రైమ్,జనవరి,21,ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో జనవరి 22వ తేది ఆదివారం పోలీసు కానిస్టేబుల్ సివిల్ ఎపిఎస్పి అభ్యర్థులకు ప్రిలిమినరీ రాత పరీక్షలు జరగబోతున్న సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయానికి బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసు అధికారులకు సిబ్బందికి కర్నూలు జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ శనివారం పలు సూచనలు దిశా నిర్దేశాలు చేశారు.పరీక్ష కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనుసరించవలసిన విధి విధానాల గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల్ ప్రాక్టీస్ లేకుండా చూడాలన్నారు. 200 మీటర్ల దూరంలో జిరాక్స్ సెంటర్లు లేకుండా చూసుకోవాలని ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షిస్తాయన్నారు.జనవరి 22వ తేదిన ఉదయం 10గం॥ల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రిలిమినరి పరీక్ష ఉందన్నారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రానికి ఉదయం 9 గంటల నుండే పరీక్ష హాలులోకి అనుమతిస్తారన్నారు.పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను అనుసరించే సమయంలో తనిఖీలు చేయాలన్నారు.హాల్ టికెట్‌తో పాటు బాల్ పెన్ను ప్రభుత్వ గుర్తింపు పొందిన కార్డు ఒకటి (ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు లేదా డ్రైవింగ్ లెసెన్సు లేదా పాస్ పోర్టు ఉండే విధంగా చూడాలన్నారు.సెల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ డిజిటల్ వాచ్‌లు ఇతర వస్తువులు పరీక్ష హాలుకు అనుమతిం చకూడదన్నారు.కర్నూలు జిల్లా వ్యాప్తంగా మొత్తం 48 పరీక్ష కేంద్రాలు ఉన్నా యన్నారు.కర్నూలు జిల్లాకు చెందిన 22 వేల 630 మంది అభ్యర్థులు పరీక్ష లకు హాజరుకానున్నారన్నారు. పురుష అభ్యర్థులు 18,117 మహిళా అభ్యర్థులు పరీక్ష ముగిసే వరకు సిబ్బంది అందరూ పకడ్బందీగా విధులు నిర్వహించా లన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి ప్రసాద్ రీజనల్ కో ఆర్డినేటర్ పుల్లా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస రెడ్డి డిఎస్పీలు వెంకట్రామయ్య నాగభూషణం శ్రీనివాసులు కెవి మహేష్ యుంధర్ బాబు దేవ కుమార్ రామ రావు రాజ కుమార్ సిఐలు ఆర్ఐలు ఎస్సైలు ఉన్నారు.

